ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ మున్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

FRIDAY 17TH APRIL 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 30 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 17 ఏప్రిల్ 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 30 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నిప్పుల కొలిమిలా తెలుగు రాష్ట్రాలు



- రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రత
- భానుడి భగభగలతోఇంటికే పరిమితం అయిన జనం
- పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

➢ 2వ పేజిలో..

## తెలంగాణలో 17 నుంచి 26కు ఎంపిల సంఖ్య

- ఎపిలో 25 నుంచి 38కి పెరుగుదల
- డీలిమిటేషన్‌పై హోంమంత్రి అమిత్ షా వెల్లడి
- దక్షిణాదికి అన్యాయం జరగదని వివరణ

న్యూఢిల్లీ,ఏప్రిల్16 డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇది కావాలని చేస్తున్న ప్రచారంగా తిప్పికొట్టారు. ఏపీలో లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి పెరుగుతాయన్నారు. తెలంగాణలో 17 నుంచి 26కు పెరుగుతాయని చెప్పారు. కర్ణాటకలో 28 నుంచి 42కు, తమిళనాడులో 39 నుంచి 59కి, కేరళలో 20 నుంచి 30కి సీట్లు పెరుగుతాయని చెప్పారు. దక్షిణాది జనాభా శాతం కంటే ఎక్కువ సీట్లు పెరుగుతాయని పేర్కొన్నారు. విపక్షాలు అవాస్తవాలు చెబుతూ ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయని విమర్శించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ సంబంధిత బిల్లులపై లోక్‌సభలో చర్చ సందర్భంగా అమిత్ షా ఈ వివరాలు వెల్లడించారు. జనాభా గణన ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, కుల గణన నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని , ప్రస్తుతం గృహ గణన

➢ మిగతా 2వ పేజిలో..

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

- ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామి
- ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మేడిన్ తెలంగాణ' మార్క్
- అమెరికా పెట్టుబడిదారులకు తెలయి చేయండి
- అమెరికన్ నేషనల్ వార్ కాలేజీ బృందంతో మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్,ఏప్రిల్16: తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని అమెరికా పారిశ్రామి కవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. డ్రోన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో భారీ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అమెరికా 'నేషనల్ వార్ కాలేజ్' బృందంతో గురువారం మంత్రి సమావేశమయ్యారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో స్కిల్డ్ వర్క్ ఫోర్స్ సిద్ధంగా ఉందని.. 15 నుంచి 30 రోజుల్లోనే అన్ని అనుమతులు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అమెరికాతో దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. టెక్నాలజీ, రీసెర్చ్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో సహకారాన్ని మరింత పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు

➢ మిగతా 2వ పేజిలో..



## పక్కా ప్లాన్ ప్రకారమే సమావేశాలు

- లోక్‌సభ సీట్లు పెంచడంపైనే మీ దృష్టి
- మహిళా రిజర్వేషన్లను ఎవ్వరూ వ్యతిరేకించడం లేదు
- చాణుక్యుడు బతికుంటే మీ కుయుక్తికి ఆశ్చర్య పోయేవాడు
- లోక్‌సభలో ప్రియాంక సెటైర్లు...అమిత్‌షా నవ్వులు

న్యూఢిల్లీ,ఏప్రిల్16 కేంద్రం ప్రతిపాదించిన మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఎంపీ ప్రియాంకా గాంధీ మాట్లాడుతూ...చాణుక్యుడు కూడా ఇంత పక్కాగా ప్లాన్ చేసి ఉండలేదని అన్నారు. మహిళా కోటా బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదని, అయితే దీనిని అమలు చేయడానికి డీలిమిటేషన్ చేస్తుండటంపైనే

➢ మిగతా 2వ పేజిలో..

# మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

- ఇందులో ఎలాంటి రాజకీయం లేదు
- 30 ఏళ్లుగా మహిళలు ఎదురు చూస్తున్నారు
- వారికి అవకాశం ఇవ్వడం మన బాధ్యత
- చట్టసభల్లోనూ వారి సత్తా చాటేలా చేద్దాం
- ఈ బిల్లు ఆమోదంలో నాకు క్రెడిట్ వద్దు
- ఏకగ్రీవంగా ఆమోదించే విపక్షాలకే దక్కుతుంది
- దీనిని విస్మరించే వారిని మహిళలు క్షమించరు
- ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన తేవద్దు
- డీలిమిటేషన్‌తో దక్షిణాదికి ఎలాంటి అన్యాయం జరగదు
- మహిళా బిల్లుపై పార్లమెంటులో ప్రధాని మోడీ ప్రసంగం



న్యూఢిల్లీ,ఏప్రిల్16 మహిళా రిజర్వేషన్ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దు అని ప్రధాని మోదీ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఏ పార్టీకి అనుకూలం కాదు అన్నారు. దానికి రాజకీయ రంగు పూయవద్దు అన్నారు. ఎవరు బాధ్యులైనా, ఇప్పటికే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆలస్యం చేశామన్నారు. ఈ బిల్లులను తీసుకువచ్చిన సక్సెస్ ట్రెజరీ బెంచ్‌లకు కానీ, మోదీకి కానీ దక్కదని, ఇది భారత ప్రజాస్వామ్యానికి దక్కుతుందని ఆయన అన్నారు. లోక్‌సభలో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లు అంశంలో క్రెడిట్ ఎవరిదన్న దానిపై ఆలోచించరాదు అన్నారు. కావాలంటే మీరు క్రెడిట్ తీసుకోవచ్చు అని ఆయన ప్రతిపక్షాలకు చెప్పారు. ముందుగా 33 శాతం మంది మహిళలు ఇక్కడకు రావాలన్నారు. భారతీయ సోదరీమణులను నమ్మండి అని, వారి ఇంటెలిజెన్స్‌ను గుర్తించాలన్నారు. నారీ శక్తి వికసిత్ భారత్‌కు ఉపయోపడుతుందన్నారు. మనం తీసుకోబోయే నిర్ణయాన్ని మహిళలు వీక్షిస్తున్నారని, మన ఉద్దేశాలను కూడా గమనిస్తున్నారన్నారు.మహిళా రిజర్వేషన్ పక్రియను మరింత ఆలస్యం చేయవద్దు అన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లులతో ఏ రాష్ట్రాక్రి అన్యాయం జరగదు అని, ఎవర్నీ వివక్షపూరితంగా చూడబోమన్నారు. అలాగే దక్షిణాదికి అన్యాయం అంటున్న వాదనలో కూడా వాస్తవం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో తనకు క్రెడిట్ అవసరం లేదని మోదీ అన్నారు. ఒకవేళ బిల్లు పాసైన తర్వాత.. ఎవరైనా కావాలంటే వారి పేరు, ఫోటో మీద ఫుల్ పేజీ యాడ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళా

➢ మిగతా 2వ పేజిలో..

## మరోమారు బిజెపి తెలంగాణ వ్యతిరేకత

- ప్రధాని మోడీ మొదలు తేజస్వీ వరకు అందరిదీ అదేతీరు
- మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్,ఏప్రిల్16 పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై భారతీయ జనతా పార్టీ నాయకులు మరో సారి తమ ద్వేషాన్ని వెళ్లగక్కారని, ఆ పార్టీ నేతలకు తెలంగాణ అస్తిత్వంపై గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటాన్ని భారత్ -పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత మూర్ఖత్వమని, ఇలాంటి అహంకార పూరిత, తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు పదే పదే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అమర వీరుల త్యాగాలను అవమానించడం అలవాటుగా మార్చుకున్నారని మండిపడ్డారు. స్వయంగా ప్రధానమంత్రి మోదీ నుంచి మొదలుకొని ఈరోజు పార్లమెంట్ సభ్యుడు తేజస్వి సూర్య వరకు ప్రతి ఒక్కరు తెలంగాణ వ్యతిరేకతను పదేపదే చాటుకుంటున్నారన్నారు. తెలంగాణ ఏర్పాటు పైన విషం కక్కుతూ బీజేపీ చేస్తున్న వ్యాఖ్యలను తెలంగాణ సమా జం గుర్తు పెట్టుకుంటుందన్నారు. తెలంగాణ

➢ మిగతా 2వ పేజిలో..

## భావోద్వేగాల కంటే సామాజిక బాధ్యత ముఖ్యం



- జాతీయ చిహ్నాల ప్రదర్శనపై 'పిల్' తిరస్కరణ
- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- అశోక చక్రం ప్రదర్శనపై దాఖలైన పిటిషన్‌ను కొట్టేసిన ధర్మాసనం
- అర్థరహితమైన వ్యాజ్యాలపై పిటిషనర్‌కు న్యాయస్థానం హెచ్చరిక

➢ మిగతా 2వ పేజిలో..

## లోక్‌సభలో మహిళాబిల్లు, డీలిమిటేషన్ బిల్లులు



- చారిత్రక ఘట్టానికి శ్రీకారం చుట్టిన కేంద్రం
- డివిజన్ కోరిన విపక్ష సభ్యులు..స్పీకర్ అంగీకరాం
- సభ ఆమోదంతో బిల్లులు ప్రవేశ పెట్టిన కేంద్ర మంత్రి

న్యూఢిల్లీ,ఏప్రిల్16 దేశంలో చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టేందుకు గురువారం పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశమైంది. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం 3 బిల్లులను లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభమైన తర్వాత.. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, హోంమంత్రి అమిత్ షా వీటిని ప్రతిపాదించారు. అనంతరం వీటిని సభలో ప్రవేశపెట్టేందుకు చర్చ చేపట్టారు. ఈ బిల్లులను వ్యతిరేకించిన

➢ మిగతా 2వ పేజిలో..




## తెలుగు రాష్ట్రాల మధ్య కొత్త రైళ్లు

- కేంద్ర రైల్వే శాఖ కీలక నిర్ణయం
- నర్సాపురం - చర్లపల్లి మధ్య వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం
- కాకినాడ - లింగంపల్లి సర్వీసు ఇకపై ప్రతిరోజూ అందుబాటులోకి
- ప్రయాణికుల రద్దీ దృష్ట్యా పలు రైళ్ల పొడిగింపు క్రమబద్ధీకరణ

హైదరాబాద్, ఏప్రిల్ 16 ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల మధ్య ప్రయాణించే రైల్వే ప్రయాణికులకు కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ భారీ ఊరటనిస్తూ శుభవార్త అందించింది. ప్రయాణికుల రద్దీ మరియు పెరుగుతున్న

➢ మిగతా 2వ పేజిలో..

## భావోద్వేగాల కంటే సామాజిక బాధ్యత ముఖ్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 జాతీయ పతాకంపై ఉండే అశోక చక్రాన్ని ప్రదర్శించే తీరుపై దాఖలైన ఒక ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఇటువంటి సాంకేతిక అంశాలపై ప్రతి చిన్న విషయానికి భావోద్వేగాలకు లోనుకావాల్సిన అవసరం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. దేశ గౌరవం అనేది కేవలం చిహ్నాల్లోనే కాదు, ప్రవర్తనలో కూడా ఉండాలని సూచిస్తూ ఈ పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టేసింది. జాతీయ చిహ్నాల పట్ల గౌరవం ఉండటం మంచిదే అయినప్పటికీ, వాటిని న్యాయపరమైన వివాదాలుగా మార్చడం సరికాదని కోర్టు అభిప్రాయపడింది. వారణాసిలోని ఒక ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన అశోక చక్రం ఆకృతిని ఉదాహరణగా చూపుతూ న్యాయవాది సచిన్ గుప్తా ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పిటిషనర్ తీరుపై ధర్మాసనం కొంత అసహనం వ్యక్తం చేస్తూ.. కోర్టుల విలువైన సమయాన్ని వృథా చేయకుండా, సమాజానికి ఉపయోగపడే నిర్మాణాత్మకమైన అంశాలను కోర్టు ముందుకు తీసుకురావచ్చు కదా అని సూచించింది. ఇటువంటి ఫిర్యాదులు ఉన్నప్పుడు నేరుగా న్యాయస్థానానికి రాకుండా, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని హితవు పలికింది.విచారణ సమయంలో పిటిషనర్ సచిన్ గుప్తా గతంలో దాఖలు చేసిన వ్యాజ్యాల అంశం కూడా చర్చకు వచ్చింది. ఆయన గతంలో వేసిన 25 పిటిషన్లు ఆధారరహితంగా ఉన్నాయని గుర్తించిన కోర్టు, వాటిని ఉపసంహరించుకోవాలని సూచించడంతో ఆయన వెనక్కి తీసుకున్నారు. తాజాగా ఆయన మరో 47 పిటిషన్లను దాఖలు చేయడంపై ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. అందులో అర్థరహితంగా ఉన్నవాటిని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆదేశించింది. దీనికి అంగీకరించిన పిటిషనర్, కోర్టు సూచన మేరకు ఆ పిటిషన్లను వెనక్కి తీసుకుంటానని ధర్మాసనానికి విన్నవించారు.

## లోక్‌సభలో మహిళాబిల్లు, డీలిమిటేషన్ బిల్లులు

విపక్షాలు.. డివిజన్ ఓటింగ్‌కు పట్టుబట్టాయి. అందుకు స్పీకర్ ఓం బిర్లా సమ్మతించారు. డివిజన్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లును ప్రవేశపెట్టేందుకు మద్దతుగా 251 ఓట్లు పోలయ్యాయి. 185 మంది దీనికి వ్యతిరేకంగా ఓటేశారు. మెజార్టీ సాధించిన అనంతరం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కేంద్రం ఈ మూడు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసే బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే బిల్లులను ఒకేసారి పరిశీలించి, ఆమోదించేలా లోక్‌సభ నిబంధన 66లోని ప్రొవైజోను సస్పెండు చేసి అనుమతించాలని కోరుతూ కేంద్ర మంత్రి మేఘ్‌వాల్ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ బిల్లులు రాజ్యాంగ సవరణ బిల్లుతో ముడిపడి ఉన్నందున అనుమతించాలని అందులో కోరారు. ఈ బిల్లులపై చర్చకు స్పీకర్ ఓం బిర్లా అనుమతించారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు వీటిపై ఓటింగ్ నిర్వహించ నున్నట్లు సభాపతి తెలిపారు. ఈ మూడింటిలో లోక్‌సభ సీట్లను 550 నుంచి గరిష్ఠంగా 850కి పెంచడంతో పాటు 2011 జనాభా లెక్కల ప్రకారమే దేశంలో డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టే 131వ రాజ్యాంగ సవరణ బిల్లు, లోక్‌సభ- అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు అవసరమైన డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన మరో బిల్లు ఉన్నాయి. వీటిని కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ ప్రవేశపెట్టారు. ఇక, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే ఇంకో బిల్లును హోంమంత్రి అమిత్ షా సభ ముందు ఉంచారు. వీటిపై లోక్‌సభలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. ప్రధాని మోదీ ఈ సాయంత్రం లోక్‌సభలో ప్రసంగిస్తారు. ఇందులో ఒకటి రాజ్యాంగ సవరణ బిల్లు. మిగతా రెండూ చట్టపరమైన బిల్లులు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే మూడింట రెండొంతుల మెజారిటీ కావాలి. మిగతా రెండింటికీ సాధారణ మెజారిటీ సరిపోతుంది. ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 540 మంది సభ్యుల్లో 2/3వ వంతు మెజారిటీతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే 360 మంది సభ్యుల మద్దతు అవసరం. అధికారిక ఎన్డీయే కూటమికి 292 మంది సభ్యుల మద్దతు ఉంది. బిల్లు ఆమోదానికి మరో 68 మంది మద్దతు అవసరం. డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని చెబుతున్న ఇండియా కూటమి ఆ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేస్తామని చెప్పడంతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదంపై ఉత్కంఠ నెలకొంది.

## తెలుగు రాష్ట్రాల మధ్య కొత్త రైలు

అవసరాలను దృష్టిలో ఉంచుకుని, రెండు కొత్త వారపు ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టేందుకు దక్షిణ మధ్య రైల్వేకు ఆమోదం తెలిపింది. ఇప్పటికే నడుస్తున్న కొన్ని ప్రత్యేక రైళ్లను క్రమబద్ధీకరించడంతో పాటు, మరికొన్ని కీలక రైళ్ల సేవలను పొడిగిస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కనెక్టివిటీ మరింత మెరుగుపడటమే కాకుండా, ప్రయాణ సమయం కూడా ఆదా కానుంది.కొత్తగా ప్రకటించిన రైళ్లలో చర్లపల్లి-నర్సాపురం-చర్లపల్లి (17061/17062) వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రధానమైనది. మే 2వ తేదీ నుంచి ఈ రైలు ప్రతి శనివారం రాత్రి 7:50 గంటలకు చర్లపల్లిలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7 గంటలకు నర్సాపురం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ప్రతి ఆదివారం రాత్రి 8 గంటలకు నర్సాపురంలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7:50 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది. ఈ రైలు నల్గొండ, గుంటూరు, విజయవాడ, భీమవరం టౌన్ వంటి కీలక స్టేషన్లలో ఆగుతూ వెళ్తుంది. ఇదివరకు ప్రత్యేక రైలుగా ఉన్న ఈ సర్వీసును ఇప్పుడు రెగ్యులర్ సర్వీసుగా మార్చడం గమనార్హం. మరో కీలకమైన రైలు నర్సాపురం-తిరుపతి-నర్సాపురం (17428/17427) మధ్య వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను కూడా రైల్వే శాఖ ప్రవేశపెట్టింది. ఏప్రిల్ 27 నుంచి ఈ సర్వీసు అందుబాటులోకి రానుంది. ప్రతి సోమవారం సాయంత్రం 3:50 గంటలకు నర్సాపురంలో బయలుదేరి, మరుసటి రోజు తెల్లవారుజామున 3:40 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మే 3 నుంచి ప్రతి ఆదివారం రాత్రి 10:10 గంటలకు తిరుపతిలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9:30 గంటలకు నర్సాపురం చేరుకుంటుంది. ఈ రైలు విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు మీదుగా ప్రయాణిస్తుంది.ఇతర రైళ్ల సేవల విషయానికి వస్తే, ఇండోర్-లింగంపల్లి-హంసఫర్ ఎక్స్‌ప్రెస్‌ను (20916/20915) చర్లపల్లి వరకు పొడిగించారు. ఈ మార్పు ఏప్రిల్ 25 నుంచి అమల్లోకి రానుంది. అలాగే, ప్రయాణికుల నుంచి భారీ డిమాండ్ ఉన్న కాకినాడ టౌన్-లింగంపల్లి ఎక్స్‌ప్రెస్‌ను (12775/12776) వారానికి మూడు రోజుల నుంచి రోజువారీ సర్వీసుగా మార్చారు. ఈ రైలుకు సామర్లకోటలో అదనపు స్టాపింగ్‌ను కూడా కేటాయించారు. ఈ మార్పులు ఏప్రిల్ 21 నుంచే అమల్లోకి వస్తాయని రైల్వే అధికారులు వెల్లడించారు. కేంద్ర రైల్వే శాఖ తీసుకున్న ఈ నిర్ణయాలపై ప్రయాణికుల నుంచి హర్షం వ్యక్తమవుతోంది.

# నిప్పుల కొలిమిలా తెలుగు రాష్ట్రాలు

- **రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రత**
- **భానుడి భగభగలతోఇంటికే పరిమితం అయిన జనం**
- **పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ**

హైదరాబాద్,ఏప్రిల్16 ఎండల తీవ్రతతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కొలిమిగా మారాయి. గత నెల రోజులుగా ఆయా ప్రాంతాల్లో విభిన్న వాతావరణం చోటు చేసుకుంది. కొన్నిచోట్ల అకాల వర్షాలు, పలుచోట్ల వడగళ్ల వర్షం, చూసాం. ఇప్పుడు ఉన్నట్టుండి వడగాడ్పులు చప్పుడు వింటున్నాం. భానుడి భగభగలతో జనం మిట్ట మధ్యాహ్నం బయటకు వెళ్ళ లేక ఉన్న చోటనే ఇంట్లోనో, కార్యాలయంలోనో ఉండిపోతున్నారు. తెలంగాణలో అన్ని జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. తెలంగాణ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఈ నేపథ్యంలోఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్‌తో పాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. రానున్న మూడు రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమేపి ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిన జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని ప్రాంతాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ఎండ వేడిమి నుండి తట్టుకోలేని పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే రోడ్లు నిర్మానుష్యంగా ఉన్నాయి. ఏప్రిల్ 19 నుంచి మే 31 వరకు ప్రత్యేక వాతావరణం చూస్తామని ఈ కారణంగా కొన్ని కఠినమైన పరిస్థితులు ఎదురవుతా యని వాతావరణ శాఖ అలర్ట్ చేసింది. వడగాలులు సాధారణ రోజుల కన్నా ఎక్కువ ప్రభావం చూపుతాయి. ఆంధ్రప్రదేశ్‌లోని తీర ప్రాంతమైన కోస్తా జిల్లాల్లో వడగాలు పలు ప్రభావం నుంచి బయటపడే ఆలోచన చేయాల్సి ఉంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో కనీసం ఐదుగురు వడగాల్పులకు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉష్ణోగ్రత 45 డిగ్రీల నుండి 55 డిగ్రీల వరకు అత్యధిక వేడిమి ఉంటుందనే హెచ్చరికల నేపథ్యంలో డాక్టర్లు, శాస్త్రజ్ఞులు సైతం మానవ సహిత జీవజాలాన్ని, జంతు జాలాన్ని వేడివాతావరణంలో ఎలా రక్షించుకోవాలో, సూచిస్తున్నారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలకు ఎవరూ బయటకు వెళ్లకూడదని వాతావరణశాఖ హెచ్చరించింది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉక్కపోత అధికం గా ఉంటుందని, గాలిలో తేమ శాతం తగ్గిపోవడం వల్ల వడ దెబ్బ తగిలే అవకాశం ఉంది. వేసవి ఉష్ణోగ్రతలు 35డిగ్రీల నుంచి 40 డిగ్రీల వరకు ఉన్నప్పుడు బయట ఎక్కువసేపు తిరిగే వారిలో డీహైడ్రేషన్, తలనొప్పి, తల తిరగడంవంటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయి. ఎండల ధాటి 40-45 డిగ్రీలకు చేరుకుంటే, ప్రమాద స్థాయి మరింతగా పెరుగుతుంది. గడచిన పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో సగటు గరిష్టఉష్ణోగ్రతలు 40 డిగ్రీల కంటే ఎక్కువగానే నమోదవుతున్నాయి.విజయవాడ, కర్నూలు, రామగుండం, భద్రాచలం వంటి కొన్ని ప్రాంతాల్లో వేసవి సగటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45-47డిగ్రీల వరకు కూడా నమోదవుతున్నాయి. అందువల్ల గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను తాకినప్పటి నుంచి తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించడం మంచిది. ఎల్నినో కాస్త ముందే పలుకరించినా భూమధ్య రేఖ వెంబడి పసిఫిక్ మహా సముద్రం వేడెక్కుతుంది. చివరిసరిగా ఎల్నినో పరిస్థితులు 2023లో ఏర్పడ్డాయి. ఈ ఏడాదిరుతుపవనాల సమయంలో అత్యల్ప వర్షపాతం నమోదవుతుందని వాతావరణశాఖ చెబుతోంది. ఎల్నినో ప్రభావంతో దేశంలో నీటి వనరులకు కొరత ఏర్పడుతుంది.

# మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

➤ మొదటి పేజి తరువాయి

రిజర్వేషన్ బిల్లును అందరి అచీవ్‌మెంట్‌గా చూడాలన్నారు. ఇది ఏ ఒక్క వ్యక్తి, లేదా రాజకీయ పార్టీకి చెందిన సక్సెస్ కాదన్నారు. కానీ ఒకవేళ మూడు దశాబ్దాల తర్వాత కూడా ఈ సంస్కరణ చేపట్టకపోతే, అప్పుడు ఆ లబ్ది ఏ పార్టీకి దక్కదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించేవారు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకుంటారన్నారు. డీలిమిటేషన్ అంశంలో గ్యారెంటీ ఇవ్వనున్నట్లు ప్రధాని తెలిపారు. గ్యారెంటీ, ప్రామిస్ పదాలు వాడమంటే వాడుతానని, ఒకవేళ తమిళంలో దీనికి తగిన పదం ఏదైనా ఉందంటే దాన్ని కూడా చెబుతానని, మన ఉద్దేశం స్వచ్ఛమైందైతే, అప్పుడు పదాలతో ఆడాల్సిన అవసరం ఉండదని ఆయన అన్నారు. దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టమని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు. కాలానుగుణంగా మనం కూడా మారాలన్నారు. వాస్తవానికి ఈ బిల్లును 30 ఏళ్ల క్రితమే ఆమోదించాల్సిందని చెప్పుకొచ్చిన ఆయన.. ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు అని అభిప్రాయపడ్డారు.ఈ బిల్లును ఆమోదించడం ప్రస్తుత పార్లమెంట్‌కు ఓ కీలక సువర్ణావకాశమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. 'దేశానికి సరికొత్త దిశను సూచించే ప్రయత్నం చేస్తున్నాం. దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం. వికసిత్ భారత్ అంటే మౌలిక వసతుల కల్పనే కాదు.. మహిళలకు అధికారం ఇవ్వడం కూడా. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం. మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. మహిళలకు నిర్ణయాధికారం ఇవ్వడమే మా లక్ష్యం. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవు. ఈ విషయంలో విపక్షాలను మహిళలు ఎప్పటికీ క్షమించరు' అని ప్రధాని చెప్పుకొచ్చారు. పంచాయతీల్లో రిజర్వేషన్లకు అందరూ అంగీకరించారు. లోక్‌సభలో మాత్రం బిల్లును అడ్డుకుంటున్నారు. ఈ బిల్లుకు మద్దతిచ్చే రాజకీయ పార్టీలకే మనుగడ ఉంటుంది. 30 ఏళ్లలో ఇదే అంశం రుజువైంది. మహిళల్లో రాజకీయ చైతన్యం పెరిగింది. అత్యున్నత చట్టసభల్లోనూ భాగస్వామ్యం కోరుతున్నారు. చీపురు పనికాదు.. పార్లమెంట్‌లో సీట్లు అడుగుతున్నారు. ఇప్పుడు బిల్లును వ్యతిరేకించిన వారిని మహిళలే శిక్షిస్తారు' అని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతానికి 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయని వ్వండని.. ఆ తర్వాత ఓబీసీ, ఇతర వర్గాల కోటాపై ఆలోచిద్దామని పార్లమెంట్ వేదికగా మోదీ కోరారు. 'పార్లమెంట్‌పై నాకు నమ్మకం ఉంది. అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన నాకు ప్రధాని పదవి దక్కింది. తప్పకుండా ఓబీసీలకు న్యాయం చేస్తాం. మహిళా రిజర్వేషన్‌కు రాజకీయ రంగు పులమొద్దు. ఈ బిల్లు రాజకీయ పార్టీల కోసం కాదు.. మహిళల కోసమే అంటూ.. రిజర్వేషన్లు మహిళల హక్కు. 2029లో రిజర్వేషన్లు అమలు చేయకపోతే మహిళలకు అన్యాయం జరిగినట్టవుతుంది. వికసిత్ భారత్ సాధనలో మహిళలదే కీలక పాత్ర. ఇప్పటికైనా మహిళా రిజర్వేషన్ ఆలస్యం కాకూడదు. దీనికి అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు. 'దేశమంతా ఒక్కటే.. ప్రాంతీయ భేదాలు ఉండకూడదు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని ప్రాంతాలూ సమానమే. ఉత్తర భారతం, దక్షిణ భారతం అనే తేడా మాకు లేదు. చిన్న రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదు. దేశాన్ని ముక్కలు చేసే అధికారం మనకు లేదు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై నాకు ఎలాంటి క్రెడిట్ అవసరం లేదు. అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం ప్రకటన చేస్తా. నా స్వార్థం కోసం బిల్లు అంటూ తప్పుడు ప్రచారం చేయవద్దు' అని మోదీ తన ప్రసంగంలో వివరించారు.

## పక్కా ప్లాన్ ప్రకారమే సమావేశాలు

తమ అభ్యంతరాలు ఉన్నాయని లోక్‌సభలో ఆమె అన్నారు. ఎన్నికల్లో పైచేయి సాధించడానికి ఇది ఒక రాజకీయ అస్త్రం అని ఆమె ఆరోపించారు. భారత రాజ్యాంగాన్ని దెబ్బతీయడానికి బీజేపీ తన పార్టీ పునాదులను బలోపేతం చేసుకుంటోందని ఆమె అన్నారు. ఇదిలా ఉంటే, చాణక్యుడిని ప్రస్తావిస్తూ ఆమె వేసిన సెటైర్లు సభలో నవ్వులు పూయించాయి. కేంద్రం హోం మంత్రి అమిత్ షా కూడా ప్రియాంకా వ్యాఖ్యలకు నవ్వారు. మీరంతా పక్కా ప్లాన్‌తో వచ్చారు. ఈ రోజు గనుక చాణక్యుడు బతికి ఉంటే మీ కుయుక్తికి ఆయన ఆశ్చర్యపోయి ఉండేవారని ఆమె అన్నారు. రాష్ట్ర ఎన్నికల సమయంలో హఠాత్తుగా పార్లమెంట్ ఏర్పాటు చేయడం, ఎన్నికలకు ఒక రోజు ముందే ముసాయిదా ముందుకు తేవడం, మహిళా అభ్యున్నతి కోసం మోడీ అతిపెద్ద నిర్ణయం తీసుకున్నారని మీడియాలో చర్చ జరిపించడం, ప్రతీ ఒక్కరూ ఆయనకు మద్దతు ఇచ్చేలా చేయడం, ఇలా ప్రతిపక్షాలను సందిగ్దంలో పడేయడం అంతా ప్లాన్ అంటూ ఆమె ఆరోపించారు. ఈ వ్యాఖ్యలుకే అమిత్ షాతో పాటు మంత్రులు కిరెన్ రిజిజు నవ్వారు. అంతకముందు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రసంగాన్ని తప్పుపట్టిన ఆమె.. అందులో జవహర్‌లాల్ నెహ్రూ పేరు వినిపించకపోవడం గమనార్హం అని అన్నారు. మహిళల హక్కుల పట్ల బీజేపీ నేతలే ఛాంపియన్లుగా భావిస్తున్నారని ఆమె విమర్శించారు. మోదీ ప్రసంగంలో నెహ్రూ పేరు వినిపించకపోవడం ఆశ్చర్యం కలిగించింది. రిజర్వేషన్లపై 2018లోనే ప్రధాని నరేంద్ర మోదీకి రాహుల్ గాంధీ లేఖ రాశారు. 2019లోపే రిజర్వేషన్లు అమలు చేయాలని రాహుల్ కోరారు. ప్రధాని మోదీ సగం సమాచారం మాత్రమే వెల్లడించారు. ఇవాళ ప్రధానంగా రిజర్వేషన్ల కోటాపై చర్చ కాదు.. లోక్‌సభ సీట్లను 850కి పెంచడంపైనే. మోదీ ప్రభుత్వం లోక్‌సభ సీట్ల పెంపుపైనే ఆసక్తి కనబరుస్తోంది. ఆ విషయంలో ప్రభుత్వానికి అంత తొందరెందుకని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ బిల్లను ఎవరూ వ్యతిరేకించలేదు. రాహుల్ స్వయంగా మోదీ దగ్గరకు వెళ్లి మరీ మద్దతు తెలిపారు. ఆ బిల్లుపై క్రెడిట్‌ను మోదీ.. కాంగ్రెస్‌కు ఇవ్వలేదు. దేశ మహిళలకు కాంగ్రెస్ ఎంతో సేవ చేసింది. బిల్లు విషయంలో మహిళలను బీజేపీ తప్పుదోవ పట్టిస్తోంది. మహిళా బిల్లును ఎవరు వ్యతిరేకిస్తున్నారో మోదీ చెప్పాలి. కులగణనకు మోదీ ఎందుకు భయపడుతున్నారు? ఓబీసీలకు న్యాయం జరగాలి.. వారి హక్కులను ఎవరూ కాలరాయలేరు' అని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు.

## తెలంగాణలో 17 నుంచి 26కు ఎంపిల సంఖ్య

పనులు జరుగుతున్నాయని, జనాభా గణన జరిగినప్పుడు కుల గణన కూడా చేర్చుతామని ఆయన చెప్పారు. మత ఆధారిత రిజర్వేషన్ల ఆలోచనను అమిత్ షా తిరస్కరించారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడం ఆమోదయోగ్యం కాదని, మతం ఆధారంగా ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన చెప్పారు. రాజ్యాంగంలో అలాంటి అవకాశం లేదన్నారు. అఖిలేష్ యాదవ్ డిమాండ్లపై విమర్శలు చేస్తూ.. అఖిలేష్ యాదవ్ తన పార్టీ టికెట్లన్నీ ముస్లిం మహిళలకు ఇవ్వొచ్చని, ఆయన పార్టీకి ఎలాంటి సమస్యల ఉండదని, తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన అన్నారు.

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

ఆశాభావం వ్యక్తం చేశారు. ఏరోస్పేస్ రంగం ఏటా సగటున 30 శాతం వృద్ధి నమోదు చేస్తోంది. ఎగుమతుల్లో 103 శాతం సీఏజీఆర్‌తో తెలంగాణ దూసుకుపోతోంది. రాకెట్ల నుంచి శాటిలైట్ల వరకు అన్ని ఉత్పత్తులపై 'మేడ్ ఇన్ తెలంగాణ' ముద్ర పడుతోంది. ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇప్పటికే తెలంగాణలో తమ కార్యకలాపాలు విస్తరించాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 1500కి పైగా ఎంఎస్ఎంఈలతో తెలంగాణ గ్లోబల్ బ్రాండ్‌గా ఎదుగుతోంది. 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ టాప్ స్థానంలో నిలిచింది. వరుసగా ఐదు సార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును అందుకోవడం తెలంగాణ సాధించిన మరో విజయం.ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా దూసుకెళ్తున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా అమెరికా పారిశ్రామికవేత్తల్ని ప్రోత్సహించాలని, ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్, ఏరోస్పేస్ కాంపోనెంట్స్, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్, సైబర్ సెక్యూరిటీ, స్పేస్ టెక్నాలజీ, ఏఐ ఇన్ డిఫెన్స్, శాటిలైట్స్ సిస్టమ్స్ అండ్ అడ్వాన్స్డ్ కమ్యూనికేషన్స్ లో రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్ గా తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఇక్కడి అనుకూలతలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పాలసీలు మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వివరించారు. రాకెట్ల తయారీ నుంచి అత్యాధునిక డ్రోన్ల వరకు, యుద్ధ విమానాల విడిభాగాల నుంచి శాటిలైట్ల వరకు... అన్నింటిలోనూ 'మేడిన్ తెలంగాణ' మార్క్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తోందన్నారు. ఈ రంగంలో తెలంగాణ ఏటా 30 శాతానికి పైగా వృద్ధిని రేటును నమోదు చేస్తోందన్నారు. అలాగే... 2024-26 మధ్య కాలంలో ఎగుమతుల్లో 103 శాతం కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్(సీఏజీఆర్) నమోదయ్యిందన్నారు. లాక్హీడ్ మార్టిన్, బోయింగ్, సాఫ్రాన్, ఎయిర్ బస్, డస్సాల్ట్ ఏవియేషన్ తదితర ప్రపంచ దిగ్గజ ఏరోస్పేస్ కంపెనీలతో డీఆర్డీవో, భెల్, మిధాని, బీడీఎల్,ఆర్ సీఐ, హాల్ తదితర కేంద్ర రంగ ప్రభుత్వ సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయన్నారు.

## మరోమారు బిజెపి తెలంగాణ వ్యతిరేకత

రాష్ట్రం అనేది ఎవరి దయాదాక్షిణ్యాల వల్లనో, ఎవరి భిక్ష వల్లనో ఏర్పడింది కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. దశాబ్దాల పాటు సాగిన సుదీర్ఘ పోరాటం, వేలాది మంది యువకుల బలిదానాల ఫలితంగా ఈ గడ్డ విముక్తి పొందిందని గుర్తు చేశారు. అస్తిత్వం కోసం ప్రజలు చేసిన ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాన్ని దేశ విభజన లాంటి విషాదకర సంఘటనలతో పోల్చడం ద్వారా బీజేపీ తన కుసంస్కారాన్ని బయటపెట్టు కుందని విమర్శించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదని ఆయన హెచ్చరించారు. పార్లమెంటు సాక్షిగా తోటి ఎంపీ తెలంగాణపై విషం చిమ్ముతున్నా, అక్కడే ఉన్న ఎనిమిది మంది తెలంగాణ బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండటం అత్యంత సిగ్గుచేటని కేటీఆర్ దుయ్యబట్టారు. కనీసం తెలంగాణ నుంచి ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ ఎంపీలు సైతం బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను ఖండించకుండా మౌనంగా ఉండడం దారుణం అన్నారు. తమ కళ్ల ముందే తెలంగాణను అవమానిస్తున్నా అడ్డుకోలేకపోయిన వీరు, ప్రజలకు ఏ ముఖం పెట్టుకుని సమాధానం చెబుతారని ప్రశ్నించారు.


## వేంనరేందర్ రెడ్డికి శభాకాంక్షలు తెలిపిన డాక్టర్ కృష్ణ

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఏప్రిల్ 16:



రాజ్యసభ ఎంపీగా ప్రమాణస్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డిని స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు, మండలంలోని కోమల్ల గ్రామానికి చెందిన డాక్టర్ బొల్లపల్లి కృష్ణ గురువారం కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారుడిగా ఉన్న వేం నరేందర్ రెడ్డిని రాజ్యసభ ఎంపీగా ఎంపిక చేసిన కాంగ్రెస్ అధిష్టానవర్గంతో పాటు కాంగ్రెస్ ముఖ్య నాయకులకు డాక్టర్ కృష్ణ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంఫలితాలలో బైపిసి గ్రూపులో 440 మార్కులు కు 438 మార్కులు సాధించితెలంగాణ రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన ఆపతి ప్రజ్ఞ సాయి. ..




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం అన్నారు గూడెం గ్రామానికి చెందిన ఆపతి రామారావు ఎ ద ా ్మ వ తి దంపతుల కూతురు ప్రజ్ఞ సాయి మొదటి ం ా ్య ం క ు సాధించడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది.ఆపాతి ప్రజ్ఞ సాయి రాష్ట్ర స్థాయి మొదట ర్యాంకు సాధించడం పట్ల బిజెపి జిల్లా నాయకులు ఆపతి వెంకట రామారావు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆపతి వెంకట రామారావు మాట్లాడుతూ ఇలాంటి అద్భుతమైన ప్రతిభ కనబరిచిన ప్రజ్ఞ సాయి తల్లిదండ్రులకు గ్రామానికి జిల్లాకు గౌరవం తీసుకువచ్చిందని భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశీర్వదించారు.


## రామగుండం నగరపాలక సంస్థలో కో-ఆప్షన్ సభ్యుల ఎంపికకు నోటిఫికేషన్ జారీ

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నగరపాలక సంస్థలో కో-ఆప్షన్ సభ్యుల నియామకానికి సంబంధించిన నోటిఫికేషన్‌ను కమిషనర్ 15-04-2026న విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓల ప్రకారం ఈ ఎంపిక ప్రక్రియను నిర్వహించనున్నారు.ఈ ప్రక్రియలో మొత్తం ఐదు మంది కో-ఆప్షన్ సభ్యులను ఎన్నుకోనున్నారు. అందులో ముగ్గురు సాధారణ వర్గానికి చెందినవారు కాగా, మరో ముగ్గురు మైనారిటీ వర్గానికి చెందినవారు ఉంటారు. మైనారిటీ వర్గంలో ఎంపికయ్యే వారిలో కనీసం ఒకరు మహిళగా ఉండాలని నిబంధన పేర్కొంది.అభ్యర్థులు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఓటరుగా ఉండాలి మరియు కనీసం 21 సంవత్సరాలు పూర్తి చేసి ఉండాలి. అదనంగా, ప్రభుత్వం నిర్ణయించిన ఇతర అర్హతలు కూడా తప్పనిసరిగా పాటించాలి.దరఖాస్తులను 16-04-2026 నుండి 23-04-2026 సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించనున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు నిర్ణీత గడువులోగా రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలి.

## రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన వెస్ట్ జోన్ డీసీపీ

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఏప్రిల్ 16:



రఘునాథపల్లి పోలీస్ స్టేషను జనగామ వేస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ గురువారం సాయంత్రం సందర్శించారు. పోలీస్ స్టేషన్లో ఉన్న ముఖ్యమైన కేసుల దర్యాప్తును సమీక్షించి, చార్జ్ షీట్లను సవ యానికి దాఖలు చేసేందుకు అవసరమైన పలు సూచనలను చేశారు. అలాగే పోలీస్ స్టేషన్ లో ఉన్న ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలని పోలీసులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులపై ప్రజలకు నమ్మకం కలిగేలా, పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని అన్నారు. కార్యక్రమం లో ఎస్ఐ డి.నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నాం ప్రత్యేక అధికారి రంగారెడ్డి



ఓదెల /పెద్దపల్లి ఏప్రిల్ 16(అక్షరం న్యూస్ )

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామని మండల ప్రత్యేక అధికారి రంగారెడ్డి అన్నారు ఈ సందర్భంగాఓదెల మండల కేంద్రంలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో గురువారం ఎంపీడీవో అనిల్ రెడ్డి అధ్యక్షతతో గురువారం ఏర్పాటుచేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా వివిధ శాఖల మండల అధికారులు తమ నివేదికలు వివరించారు ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు మహిళలకు ఉచిత బస్ ప్రయాణం 500 కు గ్యాస్ సిలిండర్ సన్న వడ్లకు బోనస్ చేయూత పింఛన్ గృహజ్యోతి కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబాకర్ కొత్త రేషన్ కార్డులు అలాగే రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం మొదలగు పథకాలు అమలు అవుతున్నాయని రానున్న రోజులలో కొత్త పథకాలు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఐదు లక్షలు ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు అల్పాహార పథకం అలాగే మధ్యాహ్న భోజనం దివ్యాంగులైన ఇంటర్మీడియట్ విద్యార్థులకు రేట్రో పిట్టెడు మోటరైజుడు వాహనాలు పంపిణీ చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయటానికి సిద్ధమవుతుందని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి జె రంగారెడ్డి, తహసిల్దార్ ధీరజ్ కుమార్, ఎస్సై డికొండ రమేష్, ఏవో బి భాస్కర్, ఎంఈఓ వై రమేష్, వివిధ గ్రామాల సర్పంచులు కనికి రెడ్డి సతీష్, పిట్టల రవికుమార్, గంగిశెట్టి ప్రభాకర్, గోలి లింగారెడ్డి, తంగెళ్ల నరసింహారెడ్డి, సిట్ల రాము, ఆవాల ప్రసాద్,రాగిడి మంగ, జీల రమేష్,చొప్పరి సంధ్యారాణి, పుప్పాల స్వప్న , గ్యార వేణి విజయ, మధ్యన వేణి రవి, బొంగోని రమ, పడాల భాగ్యలక్ష్మి, అంబాల సారమ్మ,కంకణాల లావణ్య, రంగు మల్లేష్ , గుగులోతు నిమ్మ,కొప్పుల పద్మ, తో పాటు ఇతర శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రజా పాలన మండల సభలు

ములుగు ప్రతినిధి/ఏప్రిల్ 16/అక్షరం న్యూస్:-




ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పలు మండలాల రైతు వేదికల్లో గురువారం మండల సభ కార్యక్ర మాలను ప్రతిష్టాత్మకంగా అధికారులు నిర్వ హించారు.ఈ సభల్లో పాల్గొన్న ప్రత్యేక అధికా రులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, భవిష్యత్తులో ప్రవేశపెట్టబోయే నూతన పథ కాలపై గ్రామస్తులకు అవగాహన



కల్పించారు. మండలంలోని వివిధ శాఖల్లో అమలులో ఉన్న పథకాల వివరాలు తెలియజేసారు. వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కల్పించారు. ప్రజాపాలన దరఖాస్తు లను స్వీకరించడంతోపాటు, పలు అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల అమలు చర్యలకు సంబంధించిన తీర్మానాలను ఆమో దించారు.

వెంకటాపురంలో..

నూగురు వెంకటాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో పాత్రాపురం రైతు వేదికలో మండల సభ నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి డి సంజీవరావు అధ్యక్షత వ వి ా ం చా ర ు . ఈ కా ర ్య ్ర క వ ు ం లో తహసిల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో జమ్మి లాల్, సబ్ ఇన్స్పెక్టర్ సాయి కృష్ణ, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి లతో పాటు పలు శాఖలకు సంబంధించిన అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజలు పాల్గొన్నారు.

మంగపేటలో..

మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల సభ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి డిపిఓ వెంకయ్య హాజరై ప్రజలకు దిశా నిర్దేశం చేశారు. ప్రజా ప్రతినిధులు, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంపీ ఓ, ఎంఈఓ, ఏవో, ప్రజలు పాల్గొన్నారు.

వెంకటాపూర్ లో..

మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల సభ నిర్వహించగా ముఖ్యఅతిథిగా పిఆర్ డిపార్ట్మెంట్ రాష్ట్ర డైరెక్టర్ డి. భగవాన్ రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రస్తుత పథకాలు, నూతన పథకాల గురించి సమగ్రంగా అవగాహన కల్పించారు. మండల ప్రత్యేక అధికారి సామ్యూల్, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు పెంచాలి ..

- కౌలు రైతుల నుంచి మొక్కజొన్న
- వరి ధాన్యం కొనుగోలు చేయాలి ..
- రైస్ మిల్లులు కేటాయింపులు చేసి
- ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి..
- గన్ని సంచులు సరఫరా చేయాలి ..
- కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలకు ముగ్గురు మంత్రులు భాధ్యత వహించాలి ..
- తెలంగాణ రైతు సంఘం నేతలు నున్నా, బొంతు




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 (అక్షరం న్యూస్)

ఖమ్మం:- ఖమ్మం జిల్లాలో రెండు లక్షల ఎకరాల విస్తీర్ణంలో మొక్కజొన్న సాగు చేసి పంట అమ్ముటకు రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న ముగ్గురు మంత్రులు పట్టించుకోవడం లేదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఖమ్మం సుందరయ్య భవన్ లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ నిర్వహించిన మీడియా సమావేశంలో నున్నా నాగేశ్వరరావు, బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 17 మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన అధికారులు బుధవారం వరకు నాలుగు కొనుగోలు కేంద్రాల్లో ఒక గింజ కూడా కొనుగోలు చేయలేదు అన్నారు, కొన్ని కొనుగోలు కేంద్రాలకు మార్క్ ఫెడ్ ఐడి నెంబర్ కూడా క్రియేట్ చేయలేదు అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం లో ఒక మొక్కజొన్న కొనుగోలు కేంద్రం మంజూరు లేదు, వైరా నియోజకవర్గంలో ఒకటి ప్రారంభం చేసిన అధికారులు రెండోవ సెంటర్ కు ఐడి నెంబర్ ఇవ్వలేదు అని అన్నారు, జిల్లా లో ఇప్పటివరకు 1982 మంది రైతులు నుంచి మొక్కజొన్న కొనుగోలు చేయడం జరిగింది అని రెండు లక్షల ఎకరాల విస్తీర్ణంలో మొక్కజొన్న సాగు చేయడం జరిగింది అని ఎనిమిది లక్షల క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందని మొత్తం పంట ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం ఎకరాకు 26 క్వింటాళ్ల నిబంధన ఎత్తివేయాలి అని అన్నారు, అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం మొత్తం పంట కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు, కౌలు రైతులు చాలా తీవ్రంగా నష్టపోతున్నారు. భూ పట్టాదారు నేరుగా కొనుగోలు కేంద్రాలకు వచ్చి వేలిముద్రలు బయోమెట్రిక్ చేయాలని ప్రభుత్వం నిబంధన వల్ల భూ యజమానులు ఇతర రాష్ట్రాలు,ఇతర దేశాల్లో ఉండటం వల్ల పంట అమ్ముకోలేని పరిస్థితి ఉందని, కొందరి వేలిముద్రలు బయోమెట్రిక్ తీసుకోవడం లేదు అన్నారు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసిన మిల్లులు ఎలాట్ లేకపోవడం, మిల్లర్లు ధాన్యం దిగుమతి కి అంగీకారం లేకపోవడం వల్ల ధాన్యం కొనుగోలు కూడా జరగడం లేదని అన్నారు, రైతులకు అవసరమైన గన్ని సంచులు సరఫరా చేయాలి అని డిమాండ్ చేశారు, జిల్లా లో మొక్కజొన్న, వరి సాగు దృష్టిలో ఉంచుకొని అవసరమైన ప్రతి రెవెన్యూ గ్రామంలో మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి అని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా, వాసిరెడ్డి ప్రసాద్ దుగ్గి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ కు 30 వేల మొక్కలు నాటడానికి ప్రణాళిక సిద్ధం చేయండి



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

వన మహోత్సవం విజయవంతం చేయడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మొక్కలు నాటి సంరక్షించడం పై అటవీ శాఖాధికారుల సమన్వయంతో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం వార్డు అధికారులకు నిర్వహించిన శిక్షణా సమావేశంలో ఆమె మాట్లాడారు.వర్షాకాలం ప్రారంభంలోనే సుమారు 1,80,000 మొక్కలు నాటేలా డివిజన్ వారీ ప్రణాళిక రూపొందించాలని అన్నారు. మొక్కలు నాటడానికి అనువైన స్థలాల గుర్తింపు తో పాటు ఏఏ జాతి మొక్కలు ఎన్నెన్ని నాటాలో సవివరంగా ప్రణాళికలో పొందుపర్చాలని అన్నారు. ఎవెన్యూ , బ్లాక్ , హోమ్ స్టెడ్ ప్లాంటేషన్ కు సరిపడా ప్రణాళిక ప్రకారం ఆయా జాతుల మొక్కలు , ఎరువు , ట్రీ గార్డులు ముందే తెప్పించి సిద్దంగా ఉంచుకోవాలని అన్నారు. ఎవెన్యూ ప్లాంటేషన్ కు సంబందించి రోడ్డు వెడల్పు , విద్యుత్ తీగలు , పైప్ లైన్లు అన్నీ పరగణలోకి తీసుకొని అనువైన మొక్కలు నాటాలని అన్నారు. కాగా జన గణన , ఇందిరమ్మ ఇండ్లు ,పన్ను వసూళ్ల పురోగతి , పారిశుద్ధ్య నిర్వహణ పై కూడా ఈ సందర్భంగా సమీక్షించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఇ ఇ . పి వి రామన్ , డి . ఇ. షాభాజ్ , ఎ. ఇ . తేజస్విని అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ రహమతుల్లా, డి ఆర్ ఓ కొమురయ్య , బీట్ ఆఫీసర్ వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## వీర్లపల్లిలో ప్లాస్టిక్ పరిశ్రమలో నైపుణ్యాభివృద్ధి--ఉద్యోగావకాశాలపై అవగాహన కార్యక్రమం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పరిధిలోని వీర్లపల్లి గ్రామం లో గురువారం 21వ డివిజన్ కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్, డివిజన్ ఇంచార్జ్ కొక్కిరాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్లాస్టిక్ పరిశ్రమలో ఉపాధి అవకాశాలపై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సిపెట్ చెందిన హెచ్ఆర్ ప్రతినిధి ధర్మరాజు, సిఎస్ఆర్ విభాగం అధికారి సిహెచ్ నాగరాజు పాల్గొని, గ్రామస్తులకు---ప్రత్యేకంగా యువత, మహిళలకు---నైపుణ్యాభివృద్ధి శిక్షణల ప్రాముఖ్యతను వివరించారు. గ్రామంలోని పలువురు యువకులు, మహిళలు, స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.ఇటీవల కూడా ఈ శిక్షణకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, దాని కొనసాగింపుగా ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సిపెట్ ఎన్టీపీసీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ శిక్షణ కార్యక్రమం ప్లాస్టిక్ పరిశ్రమలో ఉపాధి అవకాశాలను కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది.సిపెట్ అధికారి ధర్మరాజు గ్రామాల్లో ప్రత్యక్షంగా పర్యటిస్తూ యువత, మహిళలతో సమావేశాలు నిర్వహించి శిక్షణ వివరాలు తెలియజేస్తున్నారు. అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తూ, పాంప్లెట్లు పంపిణీ చేసి విస్తృత ప్రచారం చేపడుతున్నారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, వారి భవిష్యత్తుకు ఇది మంచి దిశగా మార్గనిర్దేశం చేస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## ప్రజా పాలనలో సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం..

- మండల స్పెషల్ ఆఫీసర్ శివప్రసాద్,
- తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి ఎంపీడీవో శ్రీధర్ రాజు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 (అక్షరం న్యూస్)

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ అందిస్తున్న పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడమే మండల అధికారుల ప్రధాన లక్ష్యమని మండల స్పెషల్ ఆఫీసర్ శివప్రసాద్అన్నారు.



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం తల్లాడ రైతు వేదికలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు 99 రోజు ప్రణాళికలలో భాగంగా మండలంలో అమలవుతున్న రైతుబంధు, ఆసరా పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, ఆరోగ్యశ్రీ తదితర సంక్షేమ పథకాల ప్రగతి ని శాఖల వారీగా సమక్షించారు. మాట్లాడుతూ గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారం చూపే దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు.ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని, ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ తాగునీరు, రహదారులు, డ్రైనేజీ పనులు విద్యుత్ వంటి మౌలిక వసతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అ ది, కా ం ు ల క ు ఆదేశించారు.ప్రజల విజ్ఞప్తులను ప్రాధాన్యంగా తీసుకుని నిర్ణీత





కాలంలో పరిష్కారం చూపాలని సూచించారు. ఎరువులు విత్తనాల లభ్యత

ధాన్యం కొనుగోలు ఏర్పాటుపై సమీక్ష నిర్వహించి వ్యవసాయ శాఖ అధికారులకు పలు సూచనలు లు చేశారు.ప్రతి గ్రామంలో రైతులతో ఆయిల్ పామ్ , ఉద్యానవన పంటల సాగుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,మహిళా సంఘాల బలోపేతం, స్వయం ఉపాధి అవకాశాల పెంపులో ప్రభుత్వ సహకారం కీలకమని వివరించారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ టి. కరుణాకర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీధర్ రాజు ఎంపీఓ ఏనుగు సురేష్ బాబు , మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్ , ఎం ఈ ఓ ఎన్ డి ప్రసాద్, ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ ప్రత్యూష , ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ సింధు, మిషన్ భగీరథ ఏఈ, ఎలక్ట్రికల్ ఏఈ, ఏపిడిపిఓ నవ్య, మండలాధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలుఅర్హులకు అందేలా కృషి చేయాలి



కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఏప్రిల్ 16: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాల్సినబాధ్యత అధికారులదేనని, సంక్షేమ ఫలాలు అర్హులకు అందేలా అధికారులు అంకిత భావంతో కృషి చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన మండల సభకు కలెక్టర్ ముఖ్య అథిగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు వివిధ శాఖల అధికారుల పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల పని తీరుపై అధికారులతో సమీక్షిం చారు. రైతు రుణ మాఫీ, రైతు భీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సంఘాలకు మంజూరైన వడ్డీ లేని రుణాల వివరాలు, కొత్త రేషన్ కార్డులతో పాటు రైతు పాస్ పుస్తకాలు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, వివిధ పథకాలకు సం బంధించిన లబ్దిదారుల పూర్తి వివరాలను ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టనున్న ముఖ్యమంత్రి అల్పాహార పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ భీమా, ప్రతిభావంతులైన ఇంటర్మీడియట్ విద్యార్థులకు ద్విచక్ర వాహనాలు, సేంద్రియ వ్యవసాయం తదితర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జనగామ జిల్లా రాష్ట్ర స్థాయిలో 2వ స్థానంలో ఉండడం గర్వకారణమని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని.. ప్రతి గడపకు చేరేటట్లు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని అన్నారు. మండల సభలో ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకరాగా, అట్టి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు,



మండల స్పెషల్ ఆఫీసర్ కొదండరాములు. ఇన్చార్జీ ఎంపిడీవో టి.వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రాజేష్ రెడ్డి, హౌజింగ్ పిడి మాతృనాయక్, ఎంఇవో రఘునందన్ రెడ్డి, వైద్యాధికారులు స్రవంతి, పద్మ, మిషన్ భగీరథ ఎఇ అబ్దుల్ అనన్, ఐకెపి ఎపిఎం వినీల, ఐసీడీఎస్ సిడిపివో సరస్వతి, అనిల్, సర్పంచ్ లు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## ట్రాక్టర్లకు రేడియం స్టిక్కరింగ్ చేయించిన ఎస్ ఐ దీకొండ రమేష్



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 16 (అక్షరం న్యూస్)

పోత్కపల్లి ఎస్ ఐ దీకొండ రమేష్లి ఆధ్వర్యంలో గ్రామంలో ట్రాక్టర్ డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాల పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు

సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ట్రాక్టర్ల వాడకం ఎక్కువగా ఉండటంతో ప్రమాదాలు తగ్గించేందుకు గుంపుల గ్రామంలో ట్రాక్టర్ డ్రైవర్లకు ట్రాఫిక్




నియమాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని

ట్రాక్టర్ డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు, లైట్లు-సిగ్నల్స్ వాడకం, రాత్రి ప్రయాణాల్లో జాగ్రత్తలు, ఓవర్లోడింగ్ నివారణ వంటి అంశాలపై పలు అంశాలను పాటించాలని అలాగే, ట్రాక్టర్లపై రేడియం స్టికర్లు అతికించి, రాత్రి విజిబిలిటీ పెంచేందుకు చర్యలు చేపట్టామని అన్నారు ఈ స్టికర్లు చల్లని కాంతిలో మెరిసేలా ఉండి, ప్రమాదాలను తగ్గిస్తాయని సై దికొండ రమేష్ తెలిపారు

ట్రాక్టర్ డ్రైవర్లు ఈ కార్యక్రమాన్ని స్వాగతించి, మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ చర్యలతో గ్రామంలో రోడ్డు భద్రత మరింత మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో గుంపుల గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ట్రాక్టర్ యజమానులు పాల్గొన్నారు.

## కుల గణన నివేదికపై గాండ్ల కులస్తుల ఆవేదన

- **57,000 కాదు లక్షన్నర ఉన్నాం.. రాష్ట్ర అధ్యక్షుడు జక్కం మారుతి**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్



రాష్ట్ర ప్రభుత్వంవిడుదల చేసిన కుల గణన వివరాల్లో గాండ్లకులసామాజిక వర్గాన్ని సుమారు 57,58 వేలుగా పేర్కొనడం ఆందోళనకు గురిచేస్తున్నదని తెలంగాణ రాష్ట్ర గాండ్ల కుల వృత్తి నూనె ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జక్కం మారుతి ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.5 లక్షల మంది జనాభాపైగా ఉన్న గాండ్లకులాన్ని, ప్రభుత్వం విడుదల చేసిన కుల గణనలొ గాండ్ల కులఅస్తిత్వానికి అన్యాయం జరిగిందని ప్రభుత్వం విడుదల చేసిన సామాజిక, ఆర్థిక సర్వే నివేదికలో అనేక చిన్న కులాలను సైతం పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం. జనాభా ఉన్న దానికంటే తమ వర్గాన్ని తక్కువ జనాభాగా ప్రకటించారన్నారు .శతాబ్దాలచరిత్ర కలిగిన గాండ్ల సామాజిక వర్గం ఆర్థికంగా, రాజకీయంగా ఇప్పటికే వెనుకబడి ఉందని, తాజా లెక్కల ప్రకారం వారికి దక్కాల్సిన వాటాను దీనితొ ప్రభుత్వం గాలికొదిలేసిందని జక్కం మారుతి ఆవేదన వ్యక్తం చేశారు. 1,5 లక్షల మంది జనాభా కుపైగాఉన్న కులాన్ని జాబితాల్లో తక్కువగాచూపడం వెనుక . గణాంకాల పొరపాటు. కులగణనలో నిభద్దత పాటించకపోవడం, గణాంకాల పొరపాటుతొగాండ్ల కులానికి సంక్షేమ ఫలాలను దూరం చేసే ప్రయత్నం" అని ఆయన విమర్శించారు.తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టి గాండ్లసామాజిక వర్గ సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, గాండ్ల కుల జనాభాపై ప్రత్యేకంగా సమగ్ర సర్వే నిర్వహించి, శాస్త్రీయంగా లెక్కలు తేల్చాలి. సవరించినజనాభా నిష్పత్తికి అనుగుణంగా విద్య, ఉద్యోగ రంగాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని కోరారు,నామినేటెడ్ పదవుల్లో, రాజకీయ నిర్ణయాల్లో గాండ్ల సామాజవర్గానికి సముచిత గౌరవం ఇవ్వాలి.ప్రభుత్వ నివేదికలో జరిగిన ఈ తప్పిదాన్ని వెంటనే సవరించి, గాండ్ల కులస్తులకు భరోసా కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ ని జక్కం మారుతి. కోరారు .

## సమస్యల పరిష్కారానికే ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక



ములుగు/నూగురు వెంకటాపురం/ఏప్రిల్ 16/అక్షరం న్యూస్:-

గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలు పరిష్కరించ డానికే రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిం దని మండల ప్రత్యేక అధికారి సంజీవరావు అన్నారు.గురువారం మండల పరిధిలోని పాత్రాపురం రైతు వేదికలోమండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందించాలనే సంకల్పంతో పనిచేస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలపై ప్రజలకు ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు.ఇందిరమ్మ ఇండ్లు మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం రైతు భరోసా గృహ



జ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్తు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సమా వేశంలో శాఖల వారీగా అందిస్తున్న పథకాల వివరాలు-అమలు జరుగుతున్న తీరుపై చర్చించారు.నూతన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ వేణుగోపాల్,ఎంపీడీవో జమ్మిలాల్, శిక్షణ ఇన్స్పెక్టర్ సాయి కృష్ణ,మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు సర్పంచులు ప్రజలు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం

- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం.
- దివ్యాంగులకు మోటరైజ్డ్ వాహనాలు.
- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.

ములుగు జిల్లా ప్రతినిధి/ఏప్రిల్ 16/అక్షరం న్యూస్:-

పదవ తరగతి విద్యార్థులతో పాటు ఇంటర్మీ డియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్నభోజన పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం యోచి స్తుందని దివ్యాంగ విద్యా ర్థులకు మోటరైజ్డ్ వాహనాలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు.గురువారం ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మల్లంపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన మండల సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వం విద్య,మహిళల ఆర్థిక అభివృద్ధి,సామాజిక భద్రతవంటి అంశా లకు అధిక ప్రాధాన్యత ఇస్తూ మరిన్ని నూతన సంక్షేమ పథకాలకు శ్రీకారం చుడుతోందని స్పష్టం చేశారు.హైస్కూల్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు,ఉదయం



అల్పాహారం అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోం దని పేర్కొన్నారు.దివ్యాంగ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అనే నూతన పథకాన్ని ప్రవేశపెడుతుందని వెల్లడించారు. రైతులు కేవలం వరిపైనే ఆధారపడకుండా, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే ఇతర పంటల సాగు వైపు దృష్టి సారించాలని అన్నారు.దీనివల్ల ఎరువుల వినియోగం తగ్గి భూసారం పెరుగుతుందని వివరించారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ పంటపై ప్రత్యేక దృష్టి పెట్టినందున రైతులు ఆయిల్ పంప్ పంటపై అవగాహన పెంచుకోవాలని కోరారు.ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ఎకరానికి 40 వేల రూపాయల సబ్సిడీ వస్తుందన్నారు.ఒక్కసారి సాగు చేస్తే మొదటి దిగుబడి నుంచి 30 సంవ త్సరాల వరకు స్థిరంగా నికర ఆదాయం వస్తుం దని తెలిపారు.ఆయిల్ పామ్ మొక్కల మధ్య అంతర పంటలుగా పప్పు దినుసులను సేద్యం చేసుకోవచ్చన్నారు.వాటికి ప్రభుత్వం ప్రోత్సా హకాలు అందిస్తుందని వివరించారు.ఇంచర్ల గ్రామ శివారులో ఎర్రి గట్టమ్మ వద్ద పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ దశలో ఉందన్నారు.దీని ద్వారా 300 మందికి ఉపాధి అవకాశాలు కలగడంతో పాటు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసాలభి స్తుందని తెలిపారు.ఆయిల్ పామ్ సేద్యం చేసిన రైతులు స్థానికంగానే తమ పంటను విక్రయిం చుకోవచ్చని పేర్కొన్నారు.నూతన పథకాల ద్వారా విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు,సామాజికంగా వెనుకబ డిన వర్గాలకు భరోసా కల్పించ డమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు.మల్లం పల్లి మండలంలో నూతన మార్కెట్ యార్డ్, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం మరియు పలు అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ కృపాకర్,ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి,ఎంపీఓ,తహశీల్దార్,మం డల స్థానిక ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధి కారులు తదితరులు పాల్గొన్నారు.



## 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతోసమగ్ర మార్పు తీసుకురావాలి..

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- గ్రామ, మండల స్థాయిలో ప్రజాపాలన కార్యక్రమాలు విజయవంతంగా అమలు..
- స్థానిక నాయకత్వాన్ని సమన్వయం చేసి సమస్యల పరిష్కారం వేగవంతం చేయాలి..
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి..
- సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలి..
- కూసుమంచి మండల కేంద్రంలో విజయ రామ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మండల స్థాయి ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 (అక్షరం న్యూస్) జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణతో గ్రామాలలో సమగ్ర మార్పు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.

గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని విజయరామ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మండల స్థాయి ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్దురిశెట్టి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుండి ప్రతిష్టాత్మకంగా 99 రోజుల "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోని ప్రతి అంశాన్ని ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు విజయవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు.



ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఏప్రిల్ 2న గ్రామ స్థాయి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని, అదే విధంగా మండల కేంద్రాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఇటీవల గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలకు కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఉత్సాహంతో ఉన్నారని, వారిని సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని ముఖ్యమంత్రి సూచించారని తెలిపారు.

గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ఉన్న సమస్యలను స్థానిక నాయకత్వంతోనే పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పెండింగ్ నిధులను విడుదల చేసిందని తెలిపారు. ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి పరిష్కరించాలని, ముఖ్యంగా శానిటేషన్, వీధి దీపాల నిర్వహణ, మల్టీ పర్పస్ వర్కర్లకు సమయానికి వేతనాల చెల్లింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.



ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ప్రతి నియోజక వర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేయగా, ఖమ్మం జిల్లాకు సుమారు 16 వేల 500 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. వీటిలో 2800 ఇళ్లు పూర్తయ్యాయని, 8200 ఇళ్లకు స్లాబ్ పనులు పూర్తయ్యాయని, తొందరలోనే సుమారు 10 వేల ఇళ్లు ప్రారంభోత్సవానికి సిద్ధమవుతాయని చెప్పారు. కూసుమంచి మండలంలో 690 ఇళ్లు మంజూరు కాగా, ఇంకా ప్రారంభం కాని 43 ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించేలా సర్పంచులు, స్థానిక నాయకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం లబ్ధిదారులకు నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు.

కూసుమంచి మండలంలో కొత్త జూనియర్ కాలేజీ, 100 పడకల ఆసుపత్రి నిర్మాణాలకు పునాది పడిందని, అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అదే విధంగా

200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, 500 గ్యాస్ సిలిండర్, వడ్డీ లేని రుణాలు, క్వింటాల్‌కు 500 బోనస్, కల్యాణ లక్ష్మి వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

కూసుమంచి మండలాన్ని ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలులో ఆదర్శంగా నిలపాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్, కూసుమంచి మండల ఇన్చార్జి ఎంపీడీవో రాజారావు, తహసీల్దార్ సైదులు, అగ్రికల్చర్ ఆఫీసర్ వాణి, హెచ్ ఓ అపర్ణ, ఎంఈఓ వీరస్వామి, ఐసిడిఎస్ ఉమా, వైద్యాధికారి డాక్టర్ సాయి, వెటర్నరీ డాక్టర్ నీలకంఠం, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గరికపాడు గ్రామంలో బడిబాట కార్యక్రమం..

**ఉన్నత పాఠశాలలో (12) మంది చేరక..**

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా ఏప్రిల్ 16 (అక్షరం న్యూస్) వైరా మండలం,గరికపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం గరికపాడు ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 2025-26 విద్యా సంవత్సరంలో 5 .వ.తరగతి లో ఉత్తీర్ణత సాధించిన (12) మంది విద్యార్థులకు 6.వ.తరగతి లో నూతనంగా అడ్మిషన్లు ఇవ్వడం జరిగింది . పి యస్ గరికపాడు నుండి (6)గురు,పియస్ లింగన్నపాలెం నుండి (3),పియస్ విప్పలమడక నుండి (2) మరియు యుపియస్ విప్పలమడక నుండి ఒకరికి రాబోయే విద్యా సంవత్సరానికి పాఠశాలలో ప్రవేశం కల్పించడం జరిగింది ప్రభుత్వ పాఠశాలల్లో అమలు పర్చబడుతున్న జుజ= ్రాతీశీస్త్రతీఘఎఎవ ,మరియు ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు ,విద్యార్థుల సామర్థ్యాల స్థాయి మెరుగుపడటం తో తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించడానికి సుముఖత వ్యక్తం చేస్తున్నారు.



ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం, డి.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలప్రధానోపాధ్యాయులు సరస్వతి, రాజశ్రీ, రవికుమార్, లతా మాధురి ,గోవర్ధన్ రెడ్డి,సౌజన్య మరియు సిఆర్పీ ఏసుకృప , హైస్కూలు ఉపాధ్యాయులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సదస్సు విజయవంతం చేయండి

- **ఐలయ్య యాదవ్**



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 16(అక్షరం న్యూస్)

ఈనెల 18న హైదరాబాద్లో జరిగే ఉద్యమకారుల సదస్సును అత్యధికంగా ఉద్యమకారుల హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ఉద్యమకారుల కన్వీనర్ ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగాఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ ఈనెల 18వ తారీకు నాడు హైదరాబాదులోని తార్నాక దగ్గర మర్రి కృష్ణ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఉద్యమకారుల సదస్సు పెద్ద ఎత్తున జరుగుతుంది కాబట్టి పెద్ద పెల్లి జిల్లాలోని ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరుచున్నాను గత ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోలేదు అప్పటి పిసిసి అధ్యక్షులు నేటి ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి అప్పుడు రాష్ట్రం ఇచ్చిన చరిత్ర మాది ఇప్పుడు ఉద్యమకారులను ఆదుకునే చరిత్ర కూడా మాదే అని చెప్పడం జరిగినది ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు హాజరవుతున్నారు కాబట్టి ఉద్యమకారులను గుర్తించే కమిటీని ప్రకటించే అవకాశాలు ఉన్నాయి కాబట్టి పెద్దపెల్లి జిల్లాలోని ఉద్యమకారులు అందరూ తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు సాతూరి రాజేశం కాసారపు శ్రీనివాస్ గౌడ్ గాజుల శివశంకర్ కర్ర శ్రీనివాసరెడ్డి శ్రీరాముల మహేందర్ పున్నారెడ్డి కర్కమోహన్ రెడ్డి అట్టపల్లి రవి పెద్ద ఎర్రయ్య గోపు కోమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీలో రాజ్యసభ సభ్యుడిగా వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: దేశ రాజధాని ఢిల్లీలోని పార్లమెంట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ప్రభుత్వ విప్ విజయరమణ రావు, ఎడమ బొజ్జు పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

ప్రమాణ స్వీకారం అనంతరం వేం నరేందర్ రెడ్డిని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. దేశ సేవలో ఆయన మరింత ప్రతిష్టాత్మకంగా సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని వేం నరేందర్ రెడ్డికి తమ అభినందనలు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్ కీలకం....పోలీస్, వైద్య సిబ్బంది సమన్వయంతో ప్రాణాల రక్షణ


- **డీసీపీ బి. రామ్ రెడ్డి**



గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలి

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 16 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

"అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత కార్యక్రమం షెడ్యూల్‌లో భాగంగా, గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఎస్ ఐ రమేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ గోదావరిఖని వైద్య సిబ్బందితో కలిసి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కి పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు, ప్రమాదాల అనంతరం తక్షణ వైద్య సహాయం ప్రాముఖ్యతపై దృష్టి సారించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని రోడ్డు ప్రమాదాల సమయంలో "గోల్డెన్ అవర్" (+శీశ్రీనవఅ ఎశీబతీ) అత్యంత కీలకమని వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే మొదటి గంటలో సరైన వైద్యం అందితే ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. ఈ నేపథ్యంలో వైద్య సిబ్బంది వేగవంతమైన స్పందన, అత్యవసర చికిత్స అందించడం, బాధితులను సమయానికి రిఫర్ చేయడం వంటి అంశాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల తీవ్రతను తగ్గించడంలో ట్రాఫిక్ నియమాల పాటింపు అత్యవసరమని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మితిమీరిన వేగం నివారణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే విషయాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ విషయంలో వైద్య సిబ్బంది కూడా ప్రజలకు సూచనలు ఇవ్వడం ద్వారా సమాజంలో చైతన్యం తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సబ్‌ఇన్‌స్పెక్టర్ రమేష్ గారు, పోలీస్ సిబ్బంది మరియు వైద్య సిబ్బంది పరస్పర సహకారంతో రోడ్డు ప్రమాదాల సమయంలో సమర్థవంతంగా స్పందించే విధానాలపై చర్చించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ మరియు వైద్య విభాగాల మధ్య సమన్వయం ఎంత ముఖ్యమో వివరించారు.చివరగా, అధికారులు మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నియమాలు పాటించడం ద్వారా మాత్రమే ప్రమాదాలను నివారించవచ్చని, సమాజంలోని ప్రతి వర్గం కలిసి పనిచేస్తే "అరైవ్ అలైవ్" లక్ష్యాన్ని సాధించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్, ఆర్ఎమ్ఓ, ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, సబ్‌ఇన్‌స్పెక్టర్ రమేష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, సుమారు 80 మంది వైద్య సిబ్బంది హాజరయ్యారు.



# నిర్ణీత గడువు లోపు అభివృద్ధి పనులు పూర్తి చేయాలి..

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి..**
- **కూసుమంచి లో 100 పడకల ఏరియా**
- **ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు చేపట్టాలి..**
- **ఏదులాపురం మున్సిపాలిటీ లో చేపట్టిని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్,**
- **కూసుమంచి వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..**





ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16( అక్షరం న్యూస్)

పాలేరు నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా నియమిత గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

గురువారం పాలేరు నియోజకవర్గం

పరిధిలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ముందుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మండల స్దాయి సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం కూసుమంచి మండల కేంద్రంలో 5 ఎకరాల విస్తీర్ణంలో 45 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 108 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. బాయ్స్, గర్ల్స్ హాస్టల్ భవనాలు, ప్రధాన భవన నిర్మాణాల పనుల నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. పనులను నిర్ణీత సమయంలోపు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఉన్నత విద్య, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు.జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణం పూర్తయితే స్థానిక యువతకు సాంకేతిక విద్య అందుబాటులోకి వచ్చి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని అన్నారు. అదే విధంగా కూసుమంచిలో నిర్మిస్తున్న 100 పడకల ఏరియా ఆసుపత్రి పూర్తి కావడంతో పరిసర ప్రాంతాల ప్రజలకు తక్షణ, మెరుగైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపే పూర్తి చేయాలని సూచించారు.అలాగే ప్రజలకు ఉపయోగపడే ఈ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి అయితే ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందని, అందుకుగాను సంబంధిత శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పారదర్శకతతో, బాధ్యతతో పనులు నిర్వహించడం ద్వారా జిల్లాను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ గౌడ్, పాలేరు నియోజకవర్గ స్పెషల్ అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి పకడ్బందీ చర్యలు...

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి**
- **కూసుమంచి మండలంలో ఇంటిగ్రేటెడ్**
- **భూ భారతి పైలట్ పోర్టల్ ప్రాజెక్ట్ అమలు పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..**



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16( అక్షరం న్యూస్)

ప్రజలకు పారదర్శకంగా సులభతరమైన

సేవలు అందించడానికి, భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ భూ భారతి పైలట్ పోర్టల్ ప్రాజెక్ట్ అమలు పై రెవెన్యూ, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ భూ సమస్యలకు పరిష్కారం కోసం రెవెన్యూ, ల్యాండ్ సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు క్రిందకు తెస్తూ ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ ను ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండలంలో ప్రవేశపెట్టిందని అన్నారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద భూములు రిజిస్ట్రేషన్ చేసే సమయంలో సర్వే మ్యాప్ లు అందించే దిశగా ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ రూపొందించామని అన్నారు.రైతులు ఇంటి వద్ద నుంచి కూడా స్లాట్ బుకింగ్ చేసుకునేలా పోర్టల్ తయారు చేశామని, రైతులు లాగిన్ కాగానే భూమి వివరాలు కనిపిస్తాయని, ఎన్ని ఎకరాలకు సర్వే కావాలో కోరితే అందుకు సంబంధించిన ఫీజు చెల్లించిన తర్వాత గ్రామంలోని లైసెన్స్ సర్వేయర్ లాగిన్ కు వెళ్తాయని, రెండు రోజుల్లో ఆ రైతు భూమికి సరిహద్దు ఉన్న రైతులకు నోటీసులు జారీ చేసి ఏడు రోజుల లోపు సర్వే పూర్తి చేస్తారని, ఈ వివరాలను సర్వేయర్ సిస్టంలో నమోదు చేశాక దరఖాస్తుదారుడైన రైతు సర్వే మ్యాప్ నకు యూనిక్, భూధార్ నెంబర్లు కేటాయిస్తారని భూభారతి పోర్టల్ లో కూడా వివరాలు నిక్షిప్తమవుతాయని అన్నారు. సర్వే పూర్తయిన తర్వాత సర్వే మ్యాప్ జనరేట్ చేసి పోర్టల్ లో అప్లోడ్ చేస్తారని ఈ ప్రక్రియలు దరఖాస్తు రిజిస్ట్రేషన్ ప్రారంభమైనప్పటి నుంచి పూర్తి వరకు ప్రతి దశలో పౌరుల రిజిస్టర్ మొబైల్ నెంబర్ కు మెసేజ్ వస్తాయని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ముందుగా కూసుమంచి మండలంలో ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, భూ భారతి కింద ఉన్న దరఖాస్తులన్నింటిని త్వరితగతిన పరిష్కారించేందుకు అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ స్పెషల్ అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దారు సైదులు, కలెక్టరేట్ భూ భారతి సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టీజీఈజెఏసి ఆధ్వర్యంలో నేడు కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన

- **ప్రధాన డిమాండ్ల సాధనకై ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు తరలిరావాలి.**
- **టీజీఈ జెఏసి జిల్లా చైర్మన్ ఎస్.కె జాని మియా,అడిషనల్ సెక్రటరీ జనరల్ తంగేళ్ల జితేందర్ రెడ్డి.**



సూర్యాపేట జిల్లా/టౌన్ /ఏప్రిల్ 16 (అక్షరం న్యూస్):–

ఉద్యోగ ఉపాధ్యాయులు ఎదుర్కొనే ప్రధాన డిమాండ్ల పరిష్కారానికై టీజీఇ జెఎసి సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లు అధిక సంఖ్యలో హాజరై విజయవంత చేయాలని టిజిఈ జేఏసీ సూర్యాపేట జిల్లా చైర్మన్ ఎస్ కే జానీమియా, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ తంగేళ్ల జితేందర్ రెడ్డి లు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఇరిగేషన్ కార్యాలయం ఆవరణలో నిరసన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఉద్యోగ ఉపాధ్యాయుల రెండవ పిఆర్సి 51 శాతం ఫిట్మెంట్ తో వెంటనే అమలు చేయాలని,జూన్ 2 లోపు నివేదిక తెప్పించాలన్నారు. పెండింగ్ బిల్లులు13వేల కోట్ల బకాయిలు ఏక మొత్తంగా విడుదల చేసే పెన్షనర్ల ఇబ్బందులు తొలగించడంతో పాటు ఆరోగ్య కార్డులు అమలు చేయాలన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, 1.9.2004 ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన వారికి తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇవే కాకుండా మరో 64 పెండింగ్ అంశాల పరిష్కారానికి నేడు మధ్యాహ్నం 12.30 నుంచి 1.30 గంటల వరకు నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగ ఉపాధ్యాయులతో పాటు కార్మికులు పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిజీఈ జేఏసీ కో చైర్మన్లు ఎన్ సోమయ్య, పుప్పాల వీరన్న, పబ్బతి వెంకటేశ్వర్లు, గెజిటెడ్ అధికారుల సంఘం సెక్రటరీ పాండు నాయక్, రవికుమార్, కో చైర్మన్ నిమ్మల శ్రీనివాస్,దండ శ్యాంసుందర్ రెడ్డి, భూపతి వెంకన్న,డిప్యూటీ సెక్రటరీ దున్న శ్యామ్,లక్కపాక ప్రవీణ్, డాక్టర్ బట్టు గోపి, కోశాధికారి ఆకాష్ వర్మ, గెజిటెడ్ లెక్చరర్ల సంఘం కార్యదర్శి కృష్ణ,ఎం సైదులు,పోతురాజు నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభలు ఉన్నది కొందరి కోసమేనా ?

హైదరాబాద్,ఏప్రిల్16 అంబేద్కర్ మహాశయుడి జయంతి జరుపుకున్న మరుసటి రోజే..పార్లమెంటులో మహిళా బిల్లు, డీలిడిటేషన్ బిల్లులు చర్చకు వచ్చాయి. నిజానికి ఈ విషయంలో పాపం అంబేద్కర్ గారు దూరదృష్టితో ఆలోచించి ఉంటే ఆనాడే ఈ అంశాలు రాజ్యాంగంలో ప్రస్తావనకు వచ్చేవి. కానీ ఆయన అందరినీ నమ్మి ఉంటారు. లేదా ఆయన ఆలోచనలను తొక్కిపెట్టి ఉంటారు. మహిళలకు ఆనాడే రిజర్వేషన్లు ప్రకటించి ఉంటే ఇవాళ ఇంతగా రాద్దాంతం జరిగేది కాదు. ఇకపోతే బిల్లు ప్రవేశ పెట్టిన సందర్భంలో లోక్‌సభలో కేవలం 333 మంది మాత్రమే హాజరయ్యారు. మిగతా 210 మంది ఏమయ్యారన్నదే ప్రశ్న. చాలా ముఖ్యమైన బిల్లులు ప్రవేశ పెడతారని తెలిసీ ఈ 210 మంది లోక్‌సభకు రాకపోవడం తీవ్ర నేరంగా పరిగణించాలి. డివిజన్ జరిగితే కేవలం 333 మండి మాద్రమే లోక్‌సభలో ఉన్నట్లు లెకక తేలింది. ఇదొక అంశమమైతే.. కొన్ని విషయాలు విన్నప్పుడు తీవ్ర అభ్యంతరం కూడా వ్యక్తం అవుతోంది. ముస్లిం మహిళలకు ప్రత్యేక కోటా ఉండాలని సమాజ్‌వాది పార్టీ డిమాండ్ చేసింది. అంతేగాకుండా ఈ మహిళా బిల్లుకు తొందరెందుకని నిలదీసారు. బిల్లును గతంలోనే ప్రవేశ పెట్టారని, ఇప్పుడు మళ్లీ ప్రవేశ పెట్టడం ఎందుకని కాంగ్రెస్ ఎంపి కెసి వేణుగోపాల్ ప్రశ్నించారు. ఇవన్నీ చూస్తుంటే..అసలు మహిళా బిల్లు పట్ల ఎవరి ఆక్రోశం వారిదే అన్నట్లుగా సభలో వ్యవహారం కనిపించింది. ఇకపోతే పార్లమెంట్ తీరును చూస్తే ఈ బిల్లులపై చర్చ కన్నా, అసలు సభ్యుల ఎంపికపై చర్చ జరగాల్సి ఉంది. కొన్ని పార్టీలు మాఫియాలా తయరయ్యాయా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలు వారి గుప్పిట్లోనే ఉంటున్నాయి. కొందరే నిరంతరం ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా ఎన్నికవుతున్నారు. ఇక కుటుంబాలకైతే వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇలా కొందరి గుప్పిట్లో చట్టసభలు ఉండడం వల్ల చట్టసభల్లో అసవరమైన చర్చలు జరగడం లేదు. ప్రజా సమస్యలు ప్రస్తావనకు రావడం లేదు. లక్షల్లో జీతాలు,విలాసవంతమైన భవనాలు, సెక్యూరిటీ వంటి అదనపు అట్టహాసాలతో వీరే చట్టసభల్లో జీవితాంతం ఊరేగుతున్నారు. కాంగ్రెస్‌లో వారి పరివారమంతా చట్టసభల్లో ఉంది. సోనియా, రాహుల్, ప్రియాంక వంటి వారు ఒకే కుటుంబం నుంచి ఉన్నారు. ఎంఐఎంలో ఓవైసీ నిరంతరాయంగా ఎన్నికవుతున్నారు. అఖిలేశ్ యాదవ్ కటుంబం అటు యూపి అసెంబ్లీ, ఇటు పార్లమెంటులో తిష్ట వేసింది. మోడీ, అమిత్‌షాలు మూడు పర్యాయాలు ఇక్కడే ఉంటున్నారు. రాజ్‌నాథ్ సింగ్, గడ్కరీ



ఇలా చెప్పకుంటూ పోతే అన్ని పార్టీలది ఒక్కటే లక్ష్యం. నిరంతరాయంగా చట్టసభల్లో తిష్టవేయడం. ఇలాంటి వారున్నంత కాలం చట్టసభల్లో ప్రజానుకూల చట్టాలు ఎలా వస్తాయి. మహిళల బిల్లు ఎందుకు పాస్ అవుతుంది. మహిళల పట్ల వీరికి ఎందుకు అనుకూలత ఉంటుంది. ఎందుకంటే తమ సీట్లకు ఎసరు వస్తుందేమో అన్న భావనలో అన్ని పార్టీల నేతలు ఉన్నారు. చట్టసభల్లో కొందరే గబ్బిలాల్లా పట్టుకుని వేలాడే పద్ధతి పోవాలి. ఒకరికి రెండు పర్యాయాలు మాత్రమే చట్టసభలో ఉండే అవకాశం ఉండాలి. 140 కోట్ల జనాభా ఉన్న ఈ దేశంలో కొందరే చట్టసభల్లో నిరంతరంగా ఉండిపోయే కాలం పోవాలి. దీనిపై రాజ్యాంగ సవరణ జరగాలి. మోడీకి చిత్తశుద్ద ఉంటే ఈ రకమైన చట్టసవరణకు పూనుకోవాలి. దీంతో చట్టసభలు ప్రక్షాళన జరుగుతాయి. కొత్తతరం చట్టసభల్లోకి వస్తుంది. మహిళా రిజర్వేషన్లను ముందుకు తీసుకువెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించి ఆమోదించేందుకే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నారు. పనిలోపనిగా డీలిమిటేషన్ పక్రియను ముందస్తుగా అమలు పరచడం అంటే..2029 ఎన్నికల్లో అమలు చేయడం లక్ష్యంగా బిల్లు ప్రవేశ పెట్టారు. డీలిమిటేషన్‌తో దేశవ్యాప్తంగా నియోజకవర్గాల సరిహద్దుల మార్పు జరుగనుంది. సీట్ల సంఖ్య పెరగునంది. 2029 లోక్‌సభ ఎన్నికలలో ఈ పునర్విభజన జరిగేలా చట్టం తీసుకుని వచ్చేందుకు కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి 'నారీ శక్తి వందన్ అధినియమ్' అమలును వేగవంతం చేసేందుకు ఉద్దేశించిన ఒక ముఖ్యమైన రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించే లక్ష్యంతో మూడు రోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అయ్యాయి. నిజానికి యూపిఎ పదేళ్ల కాలంలో మహిళా బిల్లును అటకెక్కించారు. కానీ వారు ఇప్పుడు మోడీ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. గతంలోనే ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నిస్తున్నారు. నిజంగానే గత ఎన్నికల్లోనే ఈ చట్టం అమలు చేసి ఉంటే పేచీ వచ్చేది కాదు. కానీ మోడీ ప్రభుత్వం తన రాజకీయాలను తాను ప్రదర్శిస్తోంది. నియోజకవర్గాల పునర్విభజనను 2029 సార్వత్రిక ఎన్నికలలోగానే పూర్తి చేసేందుకే చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపుదలకు మోదీ ప్రభుత్వం పూనుకున్నది. 2011 జనాభా గణన ఆధారంగా డీలిమిటేషన్ అమలును ఈ మహిళా రిజర్వేషన్‌తో ముడిపెట్టారు. లోక్‌సభ సభ్యుల సంఖ్యను 543 నుంచి 816కు పెంచడం ద్వారా ప్రస్తుతం పురుషులు కలిగివున్న మొత్తం సీట్ల సంఖ్యను తగ్గించకుండానే 33 శాతం, అంటే ఇంచుమించు 273 సీట్లను మహిళలకు రిజర్వ్ చేసేందుకు నియోజకవర్గాల పునర్విభజన తప్పనిసరి చేసేలా చట్టసవరణకు పూనుకున్నారు. అంటే మోడీ కూడా రాజకీయ ఎత్తుగడలతోనే ఉన్నారు. ఇలా చేయడం వల్ల పాతవారే ఎన్నికవుతారు. అలాగే కొందరి నియోజకవర్గాలు గల్లంతవుతాయి. అయితే మహిళలకు ఎప్పుడో చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కాల్సి ఉంది. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమిస్తుందనే మన చిరకాల నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ సందర్భం మన రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమైనది. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో మాత్రం అందరికీ ఏకాభిప్రాయం ఉన్నా, డీ లిమిటేషన్‌తో ముడిపెట్టడాన్ని సభలో సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. అయితే అలా చేయకుంటే ఇప్పుడున్న సీట్లతోనే మహిళలకు సీట్లు సర్దుబాటు చేయడానికి ఏ రాజకీయ పార్టీ సిద్దంగా లేదు. ఇదంతా ఒక ఎత్తయితే చట్టసభలో సభ్యుల పదవీకాలాన్ని నిర్దేశించాలి. ఎన్ని పర్యాయాలు ఎంపిలుగా ఉండాలో, ఎమ్మెల్యేలుగా ఉండాలో నిర్ణయించాలి. కొందరే నిరంతరాయంగా చట్టసభలకు పరిమితం అయ్యే విధానం పోవాలి. ఇది జరిగితే తప్ప భారతప్రజాస్వామ్యానికి అర్థం లేదు.

## విపక్షాల ఐక్యతకు పరీక్షా కాలం

**• మహిళా బిల్లుపై పరస్పర విరుద్ధ వాదనలు**

**• ఎన్నికల ప్రచారంలో బిజీగా టిఎంసి ఎంపిలు**

న్యూఢిల్లీ,ఏప్రిల్16 పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల నేపథ్యంలో విపక్ష కూటమిలో విభేదాలు బయటపడుతున్నట్టు తెలుస్తోంది. అలాగే వారి మధ్య ఐక్యత లేదని స్పష్టం అవుతోంది. బిల్లును వ్యతిరేకిస్తే తమకు పుట్టగతులు ఉండవన్న భయం కూడా వారిని వెన్నాడుతోంది. పార్లమెంట్‌లో ఈ కీలక బిల్లులపై ఓటింగ్‌కు ముందు జరిగిన సమావేశంలో వివిధ పార్టీలు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేయడమే దీనికి కారణం. కేంద్రం తీసుకొస్తున్న ఈ బిల్లుల ద్వారా లోక్‌సభ, అసెంబ్లీలలో మహిళలకు రిజర్వేషన్ అమలును వేగవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే.. ఈ పక్రియను డీలిమిటేషన్‌తో అనుసంధానం చేయడంపై విపక్ష నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పశ్చిమ బెంగాల్లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు అందరూ పార్లమెంట్‌కు హాజరుకావడం కష్టమవుతోందని ఆ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యురాలు

సాగరికా ఘోష్ తెలిపారు. అయితే.. టీఎంసీ వైఖరిని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. విపక్ష ఎంపీలు ఓటింగ్‌కు హాజరు కాకపోతే అది ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినట్లే అవుతుందని హెచ్చరించినట్టు సమాచారం. అన్ని పార్టీలు తప్పనిసరిగా హాజరై బిల్లును వ్యతిరేకించాలని ఆయన కోరారు. ఇదిలా ఉండగా.. తమిళనాడులోనూ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నప్పటికీ డీఎంకే ఎంపీలు పూర్తి స్థాయిలో హాజరవుతారని ఆ పార్టీ ప్రతినిధి టీఆర్.బాలు స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాము వ్యతిరేకం కాదని కొందరు విపక్ష నేతలు ఇప్పటికే తమ అభిప్రాయాలను వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఏది ఏమైనా మహిళా రిజర్వేషన్ బిల్లు రాజకీయంగా కొత్త సమీకరణాలకు దారితీస్తుండగా.. విపక్ష ఐక్యతకు ఇది పరీక్ష కాలంగా మారింది. మహిళల రిజర్వేషన్ల అమలు, నియోజకవర్గ పునర్విభజన బిల్లులపై కాంగ్రెస్ నేత సోనియా గాంధీ తాజాగా స్పందించారు. మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు స్పందిస్తూ తమ పార్టీ వైఖరిని ముందే తెలియజేశామని అన్నారు. ఈ విషయంలో అదనంగా తాను చెప్పాల్సిందేమీ లేదని పేర్కొన్నారు.ఇందుకు సంబంధించిన బిల్లులను గురువారం కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్‌వాల్, హోం మంత్రి అమిత్‌షా లోక్‌సభ ముందుకు తీసుకొచ్చారు. 131వ రాజ్యాంగసవరణ బిల్లు, డీలిమిటేషన్ బిల్లులను మంత్రి మేఘ్‌వాల్ ప్రవేశపెట్టగా, కేంద్రపాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాలకు సంబంధించిన బిల్లును అమిత్ షా సభ ముందు పెట్టారు. బిల్లులను అనుమతించాలా? వద్దా? అన్న అంశంపై ఓటింగ్ జరగ్గా మెజారిటీ సభ్యులు అనుకూలంగా ఓటు వేశారు.

## 2024లోనే ఎందుకు అమలు చేయలేదు

**• కాంగ్రెస్ నేత కెసి వేణుగోపాల్ అభ్యంతరం**

**• కులగణన లేకుండా చేపట్టడంలో తొందరెందుకున్న అఖిలేశ్**

**• విపక్షాల అభ్యంతరాలను తోసిపుచ్చిన అమిత్ షా**



న్యూఢిల్లీ,ఏప్రిల్16 చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం 3 బిల్లులను లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. ఈ సందర్భంగా విపక్షాలు తమ అభ్యంతరాలను లేవనెత్తగా.. వాటిని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తోసిపుచ్చారు. 2024లో మహిళా రిజర్వేన్లను ఎందుకు అమలు చేయలేదని లోక్‌సభలో బిల్లులు ప్రవేశపెట్టడానికి ముందు జరిగిన చర్చ సందర్భంగా కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. 2023లోనే ఆ బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇచ్చామన్నారు. రాజ్యాంగాన్ని ప్రభుత్వం హైజాక్ చేస్తోందన్నారు. దీనిపై అమిత్‌షా స్పందిస్తూ.. బిల్లు ప్రవేశపెట్టకుండానే ఎలా ప్రశ్నిస్తారని అసహనం వ్యక్తంచేశారు. బిల్లు సభలో ప్రవేశపెట్టిన తర్వాత సభ్యులు తమ అభిప్రాయాలు చెప్పవచ్చన్నారు. ప్రజల్లో ఆందోళన కలిగించేలా విపక్షాల వ్యాఖ్యలు ఉన్నాయని, జనగణన ఎందుకు చేపట్టలేదని అఖిలేశ్ ప్రశ్నిస్తున్నారు. ఆ పక్రియ ఇప్పటికే మొదలైందన్న విషయం గుర్తించాలి. ప్రస్తుతం ఇళ్ల గణన జరుగుతోంది. ఇళ్లకు ఎలాంటి జాతి ఉండదు. సమాజ్‌వాదీ పార్టీ ఇళ్లకు కూడా జాతిని ఆపాదిస్తోంది. వ్యక్తుల జనగణన జరిగిన సమయంలోనే జాతి ప్రస్తావన ఉంటుందని కేంద్ర మంత్రి కౌంటర్ ఇచ్చారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును సమాజ్‌వాదీ, ఎంఐఎం పార్టీలు వ్యతిరేకించాయి. దక్షిణాది ప్రాంతాలకు ప్రాతినిధ్యం లేకుండా ఈ బిల్లు చేస్తుందన్నారు. ఈ సవరణలు రాజ్యాంగ విరుద్ధమని, అవి శాండ్‌విచ్ బిల్లులని డీఎంకే ఆరోపించింది.మహిళా రిజర్వేషన్, రాజ్యాంగ సవరణ బిల్లులపై లోక్‌సభలో సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, హోం మంత్రి అమిత్ షాల మధ్య వాడీవేడి చర్చ జరిగింది. ఈ పక్రియను జనగణనతో ప్రారంభించాలని అఖిలేశ్ యాదవ్ తొలుత సూచించారు. కులగణనను కేంద్రం పట్టించుకోవట్లేదని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్‌పై కేంద్రం దూకుడులో అర్థం ఏమిటని ప్రశ్నించారు. 'మహిళా రిజర్వేషన్ల అమలుపై కేంద్రం ఎందుకు అంత తొందర ప్రదర్శిస్తోంది. మొదటగా జనగణనతో ఈ పక్రియను స్టార్ట్ చేయాలి' అని ఆయన అన్నారు. మహిళా రిజర్వేషన్‌కు తన పార్టీ పూర్తి మద్దతు ఇస్తోందని ఆయన పునరుద్ఘాటించారు. కానీ డీలిమిటేషన్ ద్వారా రిజర్వేషన్ అమలును వ్యతిరేకిస్తున్నామని అన్నారు.ఈ వాదనపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఘాటుగా స్పందించారు. 'దేశంలో ప్రస్తుతం జనగణన ప్రారంభమైంది. ఆ తరువాత కుల ఆధారిత సెన్సెస్ కూడా ఉంటుంది. ప్రస్తుతం గృహ గణన జరుగుతోంది. ఇళ్లు కులాల వారీగా ఉండవు. కుదిరితే ఇళ్లకు కూడా సమాజ్‌వాదీ పార్టీ కులాన్ని జోడిస్తుంది. కులగణనతో పాటు జనగణన జరుగుతుందని నేను సభకు హామీ ఇస్తున్నాను' అని హోం మంత్రి అమిత్ షా అన్నారు.

## ముస్లిం ప్రాతినిధ్యాన్ని తుడిచిపెట్టే బిల్లు

**మహిళా బిల్లుపై ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ అక్కసు**

న్యూఢిల్లీ,ఏప్రిల్16 పార్లమెంట్ సమావేశాల్లో మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టారు. మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గ పునర్విభజన బిల్లుపై కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ చర్చను ప్రారంభించారు. అయితే.. మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఏఐఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వ్యతిరేకించారు. మహిళా బిల్లుకు నిరసనగా సాహిర్ లుధియాన్వి రాసిన ఓ కవితను లోక్‌సభా ముఖంగా చదివి వ్యతిరేకించారు. ఈ బిల్లు సమాఖ్య వాద ఉల్లంఘన కిందకు వస్తుందని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొంటూ.. దీనిని సభలో ప్రవేశపెట్టడాన్ని తాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని అన్నారు. ఈ చర్య మహిళా రిజర్వేషన్‌కు సంబంధించినది కాదని, ఇది ముస్లిం ప్రాతినిధ్యాన్ని తుడిచివేసే చర్య అని ఆయన అభిప్రాయపడ్డారు. జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రాలకు ఈ బిల్లు మరింత అధికారాన్ని ఇస్తుందని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అరికడుతుందని ఒవైసీ వాదించారు.

# దేశాన్ని నిర్మించే దిశగా శక్తి స్ఫూర్తితో సాగాలి

**మహిళా బిల్లు నేపథ్యంలో పవన్ కళ్యాణ్ పోస్ట్**

అమరావతి,ఏప్రిల్16 భారతదేశం ఈరోజు నారీ శక్తిని గౌరవిస్తూ దేశంలోని మహిళలు వివిధ రంగాల్లో సాధిస్తున్న అసాధారణ విజయాలను వేడుక చేసుకుంటోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లును కేంద్రం ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో పవన్ ఎక్స్ వేదికగా స్పందించారు. చెస్ బోర్డు నుంచి ఒలింపిక్ పోడియం వరకు భారతీయ మహిళలు దేశానికి స్ఫూర్తిని అందిస్తున్నారని తెలిపారు. ఇటీవల సైప్రస్‌లో జరిగిన మహిళల క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో ఆర్.వైశాలి చరిత్ర సృష్టించారని అన్నారు. ఈ టోర్నమెంట్ గెలుచుకుని, మహిళల ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో పోటీపడే అర్హత సాధించిన తొలి భారతీయ మహిళగా నిలిచారన్నారు. ఈ విజయం భారత మహిళల ప్రపంచ స్థాయి ప్రతిభను మరోసారి నిరూపించిందన్నారు. గౌరవనీయ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీ బలోపేతం చేసిన పరిపాలన, ప్రజా సేవ నుంచి నారీ శక్తి ప్రయాణం.. భారత అంతరిక్ష యాత్రల్లో రితు కరిధాల్ ప్రదర్శించిన శాస్త్రీయ నైపుణ్యం వరకు విస్తరించిందన్నారు. అలాగే ప్రపంచ బాక్సింగ్ వేదికపై ఆధిపత్యం చెలాయించి దేశ గౌరవాన్ని నిలబెట్టిన నిఖత్ జరీన్ క్రీడా నైపుణ్యం కూడా.. ఈ సాధికారత ప్రయాణం భారతదేశ రాజ్యాంగ పునాదులలో లోతుగా పాతుకుపోయిందని చెప్పారు. దాక్షాయణి వేలాయుధన్, హంసా మెహతా, దుర్గాబాయి



దేశ్‌ముఖ్, విజయలక్ష్మి పండిట్, రాజకుమారి అమృత్ కౌర్ వంటి రాజ్యాంగ వ్యవస్థాపక మాతృమూర్తులు ఈ పునాదులను తీర్చిదిద్దారన్నారు. వారి కృషి తరతరాల భారతీయ మహిళలకు న్యాయం, సమానత్వాన్ని అందించిందని పవన్ పేర్కొన్నారు. ప్రతిభకు అవకాశం లభిస్తే మహిళలు నాయకత్వం వహిస్తారని, రాణిస్తారని, దేశాలకు స్ఫూర్తినిస్తారని చరిత్ర చెబుతోందని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ స్ఫూర్తితోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 'నారీ శక్తి వందన అధినియమ్' సవరణ బిల్లు 2026ను ప్రవేశపెట్టారని తెలిపారు. శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా పరిపాలనలో వారికి న్యాయమైన స్థానం కల్పించే దిశగా ఇది చరిత్రాత్మక అడుగుగా నిలుస్తుందన్నారు. జనసేన పార్టీ మహిళా సాధికారత కోసం కేవలం మాటలతో కాకుండా చేతలతో ఎప్పుడూ దృఢంగా నిలబడిందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 2019 ఎన్నికల్లో చేసిన వాగ్దానం మేరకు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే నిబద్ధత, సమాన అవకాశాలు, న్యాయమైన ప్రాతినిధ్యం పట్ల జనసేనకు ఉన్న నమ్మకాన్ని ఇది ప్రతిబింబిస్తుందని తెలిపారు. మహిళలే సమాజానికి పునాది అని... కుటుంబాలను పోషించడం నుంచి దేశాన్ని తీర్చిదిద్దడం వరకు వారి పాత్రకు ప్రత్యామ్నాయం లేదని అన్నారు. ఒక మహిళ ఉన్నత స్థాయికి ఎదిగితే దేశం కూడా ఉన్నత స్థాయికి ఎదుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇది కొత్త హక్కులు ప్రసాదించడం కాదని.. మహిళలకు న్యాయబద్ధంగా చెందాల్సిన వాటిని పునరుద్ధరించడమే అని స్పష్టం చేశారు. బలమైన మహిళలు బలమైన కుటుంబాలను, బలమైన కుటుంబాలు బలమైన దేశాన్ని నిర్మిస్తాయన్నారు. ఇకపై 'నారీ శక్తి' కేవలం నినాదంగా మిగిలిపోదని.. అది మన నాగరికతకు బలమైన శక్తిగా నిలుస్తుందన్నారు. న్యాయబద్ధమైన, సమానమైన, సాధికారత కలిగిన భారతదేశాన్ని నిర్మించే దిశగా 'శక్తి' స్ఫూర్తితో ముందుకు సాగాలి అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# మహిళా బిల్లుతో ఏ రాష్ట్రానికి నష్టం లేదు

**ఈ బిల్లుతో మహిళలకు లోక్‌సభలో 272 సీట్లు**

**బిల్లుపై చర్చలో కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్**



న్యూఢిల్లీ,ఏప్రిల్16 మహిళా రిజర్వేషన్ల అమలుతో ఏ రాష్ట్రానికి గానీ, పురుషులకు గానీ ఎలాంటి నష్టం జరగదని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ స్పష్టం చేశారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల కు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు వీలుగా కేంద్రం 3 కీలక బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అనంతరం వీటిపై చర్చ ప్రారంభించగా.. కేంద్రమంత్రి మేఘ్‌వాల్ ప్రసంగించారు. ఈ బిల్లులతో లోక్‌సభలో మహిళలకు 272 సీట్లు లభిస్తాయని అన్నారు. పార్లమెంట్ చరిత్రలో ఇది సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు. మహిళా రిజర్వేషన్లను అమలుచేయాల్సిన సమయం వచ్చింది. కొన్ని బిల్లులను భావితరాలు మరువలేవు. ఆర్టికల్ 368 ద్వారా ప్రజాహిత నిర్ణయాలను తీసుకునేందుకు పార్లమెంట్‌కు రాజ్యాంగం శక్తినిచ్చింది. ఈ క్రమంలోనే మూడు కీలక బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టాం. లోక్‌సభ స్థానాలను 50శాతానికి పెంచేందుకు వీటిని తీసుకొచ్చాం. ఈ బిల్లులతో మహిళల ప్రాతినిధ్యం పెరుగుతుంది. లోక్‌సభ స్థానాలు 815కు పెరగడంతో మహిళలకు 272 సీట్లు లభిస్తాయి. దీనివల్ల ఎవరికీ నష్టం ఉండదు. ఈ మహిళల కోటాలో ఎస్సీ, ఎస్టీలకు ఉపకోటా కూడా లభిస్తుందని కేంద్ర మంత్రి వివరించారు. అనంతరం ఈ బిల్లులను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ మాట్లాడారు. మహిళల రిజర్వేషన్లకు సంబంధించి మూడేళ్ల క్రితం ఇవే చర్చలు జరిగాయి. వాటినే కేంద్రం మళ్లీ చెబుతోంది. 2023 కంటే ముందు ఐదుసార్లు మహిళలకు సంబంధించిన చట్టాలు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ మహిళల రిజర్వేషన్లకు అనుకూలంగా ఉంది. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందిన నాటినుంచే వాటిని అమలుచేయాలి. మహిళా రిజర్వేషన్లను లోక్‌సభ స్థానాల పెంపునకు ముడిపెట్టవద్దు. డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుచేస్తామని గతంలో హోం మంత్రి చెప్పారు. మహిళా రిజర్వేషన్లను మరింత ఆలస్యం చేయాలని కేంద్రం చూస్తోందని కాంగ్రెస్ ఎంపీ విమర్శించారు.

# ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు

- •హెల్మెంట్ తప్పనిసరిగా ధరించాలి...
- •మద్యం సేవించి వాహనాలు నడపవద్దు..
- •రోడ్డు భద్రత పట్ల ప్రజల అవగాహన
- •కలిగి ఉండాలి..
- •వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్/16 /వైరా (అక్షరం న్యూస్)

ద్విచక్ర వాహనదారులు. నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని

వైరా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వి వి వెంకటరమణ పేర్కొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యక్రమం వైరా రైతు వేదికలో మండల స్థాయి సమావేశ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వి వి వెంకటరమణ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రయాణాలు చేసేటప్పుడు కచ్చితంగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్వి చక్రం వాహనాలపై వెళ్లేటప్పుడు డ్రైవర్ తోపాటు వ్యక్తికి కూడా హెల్మెట్ ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా మద్యం సేవించినప్పుడు ఏమాత్రం కూడా వాహనం జోలికి వెళ్లకూడదన్నారు. మద్యం మానవుడిలోని నరాల్లోనికి వెళ్లి నిద్ర వ్యవస్థకు వెళ్తుందని, అలాంటప్పుడు నిద్రతోపాటు రాత్రి వాహనాలు వెలుగుల డబల్ గా కనిపించడంతో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా రోడ్డు పక్కన ఉన్న సిగ్నల్స్ ను వాటి విలువను తెలుసుకోవాల్సిన అవశ్యకాత ఎంతైనా ఉందన్నారు. సిగ్నల్స్ సూచిక. బోర్డుల ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చు నున్నారు. మూల మలుపుల వద్ద ఓవర్టేక్ చేయవద్దని. పూర్తిగా ఎడమవైపు వెళ్ళాలని సూచించారు. అదేవిధంగా ఎప్పుడైనా ప్రమాదాలు జరిగి ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉంటే వారికి వెంటనే ప్రథమ చికిత్సతో పాటు 108.101. 104 సమాచారం అందించి, వారి ప్రాణాలను కాపాడిన వారమవుతామన్నారు. ఎంతో ఖర్చు పెట్టి వ్యయ ప్రయాసాలు ఓర్చి ఇంజనీర్, డాక్టర్ల ను తయారు చేస్తే వారు రోడ్డు ప్రమాదాలు వల్ల బల్తేతే ప్రభుత్వం ఖజానాకు భారీగా నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. అంతేకాకుండా ఆ కుటుంబాలు వీధిన పడతాయని, వాటన్నిటిని గమనించి వాహనాలు నడపాలని సూచించారు. మన ప్రాణాలలో కాపాడుకోవడంతో పాటు ఎదుటి వచ్చే వారి ప్రాణాలను కాపాడుకోవడానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ




సంగారెడ్డి జిల్లా/నారాయణఖేడ్/ఏప్రిల్ 16/అక్షరం న్యూస్: నారాయణఖేడ్ మం డలంఆకులలింగాపూర్ గ్రామఉపసర్పంచ్ అంజయ్య తండ్రి ఇటీవల మరణించగా వి షయంతెలుసుకొన్న నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డివారిఇంటికి వెళ్లి కు టుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకుధైర్యాన్నికల్పించారుఅనంతరం అట్టే నాయక్ తండాకు చెందిననరేష్ ప్రమా దంలో తీవ్రంగాగాయపడ్డ విషయాన్నితెలు సుకొని ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య ప రిస్థితులనుఅడిగి తెలుసుకున్నారు ఈ కా ర్యక్రమంలోఆయనవెంట మాజీ ఎంపీటీసీ కృష్ణ,నాయకులుమల్గొండ,సాయిలు,స్వామి,లచ్చునాయక్, హరిసింగ్, మోహన్ తది తరులు ఉన్నారు.

## మండల స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

సంగారెడ్డి జిల్లా/నారాయణఖేడ్ /ఏప్రిల్16/అక్షరం న్యూస్:నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ శివారులో గల కన్వెన్షన్ హాల్ వేదికగా గురువారం "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికకార్యక్రమంలో భా గంగా మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నారా యణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, వివిధ శాఖల పనితీరుపై దిశానిర్దేశం చేశారు. రెవె న్యూ,విద్యుత్ ఆర్డబ్ల్యూఎస్ విద్యాశాఖ, ఐ కేపీ హౌసింగ్ తదితర శాఖల అధికారుల తో గ్రామాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప నుల గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులై న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందే లా చూడాలని,ఇళ్ల నిర్మాణాల విషయంలో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కల గకుండా వేగంగా చర్యలు తీసుకోవాలని ఆ దేశించారు.వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగు నీటి ఎద్దడి రాకుండా చూడాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా పర్యవే క్షించాలనిఅధికారులనుఆదేశించారుపాఠ శాలల్లో మౌలిక వసతుల కల్పనపైదృష్టి సా రించాలని, మహిళా సంఘాల బలోపేతా నికి ఐకేపీ అధికారులు కృషి చేయాలని కో రారు.సమిష్టి కృషితోనే అభివృద్ధిప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రగతి ప్రణాళిక ల క్ష్యాలను క్షేత్రస్థాయిలో విజయవంతం చే యడంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్య దర్శుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అధి కారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి నారాయణఖేడ్ నియోజకవర్గన్నీ ఆదర్శంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల పట్ల సాను కూలంగా స్పందించి, గడువులోగా సమస్య లను పరిష్కరించాలని అధికారులను సూచించారుఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వివిధ గ్రామాల సర్పం చ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్ర తినిధులు పాల్గొన్నారు



# "అక్షరం" కథనానికి స్పందన చలి వేంద్రాలు ఏర్పాటు చేస్తున్న నగర పాలక సంస్థ



అక్షరం
14 Apr 2026 - Page 12
ప్రజల దాహార్తిని తీర్చడంలో ఇంత నిర్లక్ష్యమా...?
40°C

- "ప్రజల దాహార్తిని తీర్చడంలో ఇంత నిర్లక్ష్యమా ' అనే కథనంతో స్పందించిన కొత్తగూడెం నగర పాలక సంస్థ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ ఎప్రిల్ 16/ అక్షరం న్యూస్: అక్షరం కథనానికి స్పందన.. .మంగళవారం అక్షరం దినపత్రికలో వెలువడిన "ప్రజల దాహార్తిని తీర్చడంలో ఇంత నిర్లక్ష్యమా...? ....చలివేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం వహిస్తున్న కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ అనే కథనంతో స్పందించిన కొత్తగూడెం నగర పాలక సంస్థ ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించేందుకు ఈ చలి వేంద్రాలను నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ప్రయాణికులు, కార్మికులు, పాదచారులకు చలి వేంద్రాల ఏర్పాటు వల్ల ఉపశమనం లభిస్తుందని పలువురు పేర్కొన్నారు. కొత్తగూడెం పట్టణ నగర పాలక సంస్థ ఏర్పాటు చేస్తున్న చలి వేంద్రాల ఏర్పాటు పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారూ.




## అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత అవగాహన - ప్రత్యేక తనిఖీలు





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ ఏప్రిల్ 16/అక్షరం న్యూస్; రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్య క్రమంలో భాగంగా గురువారం ఎల్లారెడ్డి ప ట్టణంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్య క్రమంతోపాటుప్రత్యేక తనిఖీ డ్రైవ్ కార్యక్ర మాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఎల్లారెడ్డి ఎంఆర్వో కార్యాలయంలో నిర్వహించిన అ వగాహనకార్యక్రమంలోఅధికారులు, సిబ్బం దికి ట్రాఫిక్ నియమాలు,రోడ్డు భద్రతప్రాము ఖ్యత, వాహనదారులు పాటించాల్సిన జా గ్రత్తలు, భద్రతా చర్యలపై వివరించారు. అ నంతరం రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించా రు.కార్యక్రమంలో తహసిల్దార్ ప్రేమ్‌కుమా ర్ డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ ప్రకాష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో ప్రత్యే క తనిఖీ డ్రైవ్ నిర్వహించి వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఆర్ సీ తదితర పత్రాలను తనిఖీ చేశారు. ట్రాఫి క్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదా రులకు అవగాహన కల్పించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకున్నారు.రోడ్డు భద్రతా నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పాటించి సురక్షిత ప్రయాణం చేయా లని పోలీసులు సూచించారు

## రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

•వైరా ఏసిపి సారంగపాణి



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 వైరా (అక్షరం న్యూస్)

ప్రస్తుత సమాజంలో రోడ్డు ప్రమాదాల వల్ల ఎంతో మంది యువత ప్రాణాలు కోల్పోవడం అత్యంత ఆందోళనకరమని, రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని వైరా ఏసిపి సారంగపాణి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా, అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా, వైరా పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా ఏసిపి సారంగపాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏసిపి సారంగపాణి మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు 'డిఫెన్సివ్ డ్రైవింగ్' అత్యంత కీలకమని చెప్పారు. ఒకరి నిర్లక్ష్యం వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు పాటించాల్సిన ప్రధాన అంశాలను ఆయన వివరించారు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. కారులో ప్రయాణించే వారు సీటు బెల్టు ధరించడం విస్మరించకూడదు. ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ ప్రాణాపాయానికి సంకేతాలు. మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడటం నేరమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు తో రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకట ప్రసాద్, ఎస్సై పుష్పాల రామారావు పాల్గొన్నారు.

## నో హెల్మెట్ నో ఎంట్రీ నిబంధన కఠినతరం

• మందమర్రి పట్టణ సీఐ పర్స రమేష్.




మంచిర్యాల జిల్లా/?మందమర్రి/ ఏప్రిల్ 16/ అక్షరం న్యూస్ –:

రహదారి భద్రతపై అవగాహన పెంచడం మరియు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని నివారించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా మందమర్రి పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. మందమర్రి పోలీస్ స్టేషన్, ఎంఆర్ఓ కార్యాలయం మరియు మున్సిపల్ కార్యాలయాల్లో, ఇతర ప్రభుత్వ కార్యాలయాలలో, పెట్రోలు బంకు లలో ఇకపై 'నో హెల్మెట్ – నో ఎంట్రీ' నిబంధనను కఠినంగా అమలు చేయనున్నట్లు సీఐ పర్స రమేష్ స్పష్టం చేశారు. ?గురువారం మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలో సిబ్బందితో కలిసి ఆయన హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద సమయంలో తలకు గాయాలు కాకుండా ప్రాణాలు కాపాడుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రావాలని, లేనిపక్షంలో లోపలికి అనుమతించబోమని బోర్డులను ఏర్పాటు చేశారు. ప్రజలకు అవగాహన కల్పించే ముందు పోలీసు సిబ్బంది అందరూ విధిగా హెల్మెట్ ధరించి ఆదర్శంగా నిలవాలని ఆదేశించారు. 'సురక్షిత ప్రయాణం – సుఖమయ జీవితం' అనే నినాదంతో ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించేలా చైతన్యపరచడమే ఈ ప్రచార ఉద్దేశమని తెలిపారు. ?ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్.ఐ గొపతి నరేష్, సిబ్బంది మరియు స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు. పోలీసులు హెల్మెట్లు ధరించి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించడం స్థానికుల దృష్టిని ఆకర్షించింది.




## టవర్ పనులను అడ్డుకున్న వాకర్స్ అసోసియేషన్

మంచిర్యాల జిల్లా/మందమర్రి/ఏప్రిల్ 16/అక్షరం న్యూస్ –:

మందమర్రి సింగరేణి పాఠశాల మైదానంలో నిర్మిస్తున్న ఎయిర్ టెల్ టవర్ పనులను నిలుపుదల చేయాలని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం సంఘటన స్థలంలో నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు..పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు రేడియేషన్ వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు గత సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన విషయం తెలిసిందే. అయినప్పటికీ యధావిధిగా ఎయిర్ టెల్ పనులు కొనసాగుతుండడంతో సభ్యులు నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మందమర్రి సింగరేణి కాలరీస్ కంపెనీ జీఎం రాధాకృష్ణ తక్షణమే చర్యలు చేపట్టి నిర్మాణ పనులను మరో స్థలానికి తరలించారని



సభ్యులు కోరుతున్నారు.

## విద్యుత్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయండి

**బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్.**



మంచిర్యాల జిల్లా/మందమర్రి/ ఏప్రిల్ 16/అక్షరం న్యూస్ –:

మంచిర్యాల జిల్లాలోని విద్యుత్ కార్యాలయం ముందు విద్యుత్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతుగా బహుజన సమాజ్ పార్టీ ఉంటుందని తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రంలో గల విద్యుత్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుందని గత ప్రభుత్వం ఎక్కడలేని విధంగా ప్రత్యేక సర్వీస్ రూల్స్ తీసుకువచ్చి విద్యుత్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు తీరని అన్యాయం చేసింది గత ప్రభుత్వం దారిలోనే ప్రస్తుత ప్రభుత్వ నడుస్తుందని ఇప్పటికైనా విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని సపరేట్ సర్వీస్ రూల్స్ తీసివేయాలని విద్యుత్ సంస్థలో సమానత్వం పాటించాలని మరియు ఆర్టిజన్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది కర్ణాటక రాష్ట్రంలో ఉమాదేవి కేసును ప్రస్తావిస్తూ ఎమర్జెన్సీ సంస్థలో పనిచేస్తున్న వారందరినీ పర్మినెంట్ చేయాలని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పోకుండా ఎమర్జెన్సీ సంస్థలను దృష్టిలో పెట్టుకొని మరియు మానవత్వంతో వ్యవహరించి వెంటనే విద్యుత్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు కక్ష సాధింపు చర్యలకు కనుక దిగితే ఉద్యోగులను వేధింపులకు గురిచేసిన పర్మినెంట్ చేయకపోయినా బహుజన సమాజ్ పార్టీ ఆర్టిజన్ ఉద్యోగుల మద్దతుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంటు ఇంచార్జ్ రవీందర్, ఈ.సి మెంబర్ ఎం.డి మతిన్ ఖాన్, మందమర్రి పట్టణ అధ్యక్షులు గాజుల శంకర్, నాయకులు ఆయిల్ల లక్ష్మణ్, అడ్వకేట్ నటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత పట్ల ప్రతి ఒక్కరు

- అప్రమత్తంగా ఉండాలి
- కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 ( అక్షరం న్యూస్)

రహదారి భద్రత పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యక్రమంలో కల్లూరు లో అరైవ్ ఆలైవ్ ప్రచార కార్యక్రమాన్ని పురస్కరించుకుని, కల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కల్లూరులోని అంబేద్కర్ సెంటర్ వద్ద కల్లూరు ఎస్సై హరిత ఆధ్వర్యంలో పోలీసులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో కలసి రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ రహదారి భద్రతా చర్యల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత నియమాలపైన అవగాహన లోపం వల్ల రోడ్డు ప్రమాదాలు అధిక సంఖ్యలో జరుగుతున్నాయన్నారు. నిర్ణీత వేగ పరిమితిని పాటించడం ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించవచ్చని అన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం లేకపోవడం, ఓవర్ టేక్ వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డు ఆక్రమణదారులకు నోటీసులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ చైర్పర్సన్ ధరావత్ మోహన్ నాయక్, మున్సిపాలిటీ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, బిరవల్లి మాధవ్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా /నస్పూర్ /ఏప్రిల్ 16 /అక్షరం న్యూస్–

జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రభుత్వం కల్పించిన అవకాశాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. గురువారం నస్పూర్లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్లో కళాశాల ప్రిన్సిపల్ ఆర్. పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపల్ జి. అనూష, అధ్యాపక బృందంతో కలిసి అడ్మిషన్లకు సంబంధించిన గోడ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2026--27 విద్యా సంవత్సరానికి డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు తెలిపారు. 2018 నుండి కళాశాల అత్యుత్తమ ఫలితాలను నమోదు చేస్తూ విద్యను అందిస్తున్నదని పేర్కొన్నారు. విద్యార్థుల ఉన్నత విద్యాభివృద్ధి, పోటీ పరీక్షల సిద్ధత కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజూ విద్యార్థుల మానసిక వికాసానికి ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.కళాశాలలో బి.ఎ., బి.కాం., బి.ఎస్సి. కోర్సులు అందుబాటులో ఉన్నాయని, నిష్ణాతులైన మహిళా అధ్యాపకులచే బోధన జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు, యూనిఫాం, ట్రాక్ షూస్, నోట్బుక్స్, స్పోర్ట్స్ షూస్, స్టేషనరీ వంటి సదుపాయాలు ఉచితంగా అందించబడుతున్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండా ఇంటర్నెట్ సదుపాయంతో కూడిన కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, 10 వేలకుపైగా పుస్తకాలతో గ్రంథాలయం, ఎన్ఎస్ఎస్ రెండు యూనిట్లు, మెనూ ప్రకారం రుచికరమైన భోజనం వంటి వసతులు కల్పించబడుతున్నాయని తెలిపారు.ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను కళాశాల కార్యాలయంలో నేరుగా లేదా ఆన్లైన్ ద్వారా ఈ నెల 25వ తేదీలోగా సమర్పించాలని సూచించారు. ఈ నెల 27న కౌన్సిలింగ్ నిర్వహించి, జూన్ 1 నుండి తరగతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యం అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





?మంచిర్యాల జిల్లా /చెన్నూర్ /ఏప్రిల్ 16 /అక్షరం న్యూస్–

ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధి లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పిలుపునిచ్చారు. గురువారం చెన్నూర్ మండల కేంద్రంలో నిర్వహించిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

?ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, కళ్యాణ లక్ష్మి, రైతు సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులకు అందేలా చూడాలన్నారు. జిల్లాలో సుమారు 3,500 ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ స్థాయికి చేరుకున్నాయని, కొత్తగా దరఖాస్తు చేసుకున్న అర్హులకు కూడా మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు సన్నరకం వడ్లకు బోనస్ అందిస్తున్నామని, పెన్షన్లు మరియు రేషన్ కార్డుల దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి:

చెన్నూర్ పట్టణంలో 100 పడకల ఆసుపత్రి పనులు తుది దశకు చేరుకున్నాయని, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభానికి సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. 'అమ్మ ఆదర్శ పాఠశాలల' ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని, అందుకే ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు ప్రభుత్వ బడులకు వస్తున్నారని పేర్కొన్నారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకుల పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

మహిళా సాధికారత – రహదారి భద్రత:

ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని, చెన్నూర్ పట్టణంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా ప్రజలతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి వెంకటేశ్వర్ రావు, తహసిల్దార్ మల్లికార్జున్, ఎంపీడీఓ మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ ప్రసాద్ తివారి, సి.ఐ. బన్సీలాల్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## దోమల వృద్ధిని అరికట్టి వ్యాధులను నియంత్రించాలి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల /నస్పూర్ /ఏప్రిల్ 16 /అక్షరం న్యూస్–

వ్యాధుల నియంత్రణలో భాగంగా జిల్లాలో దోమల వృద్ధిని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. గురువారం నస్పూర్లోని కలెక్టరేట్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'వెక్టర్–బోర్న్' వ్యాధుల నివారణా సమీక్షలో ఆయన పాల్గొన్నారు. ఏప్రిల్ 16 నుండి మే 15 వరకు నెల రోజుల పాటు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మలేరియా, డెంగ్యూ, బోదకాలు వంటి వ్యాధులు ప్రబలకుండా మురుగు కాలువలను శుభ్రపరచడం, నిల్వ నీటిని తొలగించడం వంటి పనులు నిరంతరం చేపట్టాలన్నారు. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో, ముందే విద్యా సంస్థలను శుభ్రపరిచి దోమల మందు పిచికారీ చేయాలని సూచించారు. జిల్లాలో మందులు, పడకలు సమృద్ధిగా ఉన్నాయని, వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు. తెలంగాణ డయాగ్నొస్టిక్స్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

### వడదెబ్బపై అప్రమత్తత:

వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. మధ్యాహ్నం 12 నుండి 4 గంటల వరకు బయటకు రాకూడదని, అత్యవసరమైతే గొడుగు, నూలు దుస్తులు ధరించాలని కోరారు. అన్ని గ్రామాల్లో ఓఆర్ఎస్ (రా=రా) ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని, వడదెబ్బ తగిలిన వారిని వెంటనే 108 ద్వారా ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, డీఎంహెచ్ఓ డా. అనిత, డీపీఓ వెంకటేశ్వర్ రావు, డా. వేదవ్యాస్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న ఏం ఎల్ ఏ కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్.



ఢిల్లీ / ఏప్రిల్ 16 / అక్షరం న్యూస్ –:

నూతనంగా రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి కి గురువారం దేశ రాజధాని ఢిల్లీ లోనీ పార్లమెంటులో ప్రమాణ స్వీకార మహోత్సవాన్నీ ఘనంగా నిర్వహించారు.ఈ కార్పాయక్రమానికి వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్ పాల్గొనడం జరిగినది. ప్రమాణస్వీకారం అనంతరం రాజ్యసభ సభ్యులు గౌరవనీయులు వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలపడం జరిగినది. శుభాకాంక్షలు తెలిపిన వారిలో వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్, తెలంగాణ లీగల్ సెల్ ఉపాధ్యక్షులు నిమ్మని శేఖర్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొయ్యడ ప్రభాకర్(కారేట), వరంగల్ జిల్లా మైనారిటీ నాయకులు కమాలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జి జి.ప్రేమలతను కలిసిన బార్ అసోసియేషన్ ఈసీ సభ్యులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ ఎప్రిల్ 16 /అక్షరం లీగల్ న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రధాన జిల్లా స్పెషల్ న్యాయమూర్తి జి.ప్రేమలతను కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ ముధల్కర్ సభ్యులతో పాటు ఈసీ మెంబర్లు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. జడ్జి ఛాంబర్ లో జడ్జి జి.ప్రేమలతను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సంధర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ ముదల్కర్ మాట్లాడుతూ జిల్లా న్యాయమూర్తికి, న్యాయవాదులకు న్యాయవాదులందరం అన్ని విధాల సంపూర్ణ సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. న్యాయవస్థ అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని పేర్కొన్నారు. న్యాయ వ్యవస్థకు,ప్రజలకు మధ్య మంచి వాతావరణం నెలకొనేలా అందరము కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు–1 షేక్ సాజహన్ పర్వీన్, ఉపాధ్యక్షులు –2 కాటూరి సంజీవ్ రావు, ప్రధాన కార్యదర్శి గడిపెల్లి మహేష్, జాయింట్ సెక్రటరీ గాడదాసు నాగరాజు, క్రీడల కార్యదర్శులు బానోత్ దేవదాసు, నకరాకంటి ఉమ, మహిళా ప్రతినిధి మల్లెల ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.



## తోర్నాల్ గ్రామ సమస్యల పరిష్కారానికి వినతి



సంగారెడ్డి జిల్లా /మనూర్ /ఏప్రిల్ 16/అక్షరం న్యూస్ :ప్రజా పాలనా ప్రగతి ప్రణా ళికలో భాగంగా గురువారం మనూర్ మండ ల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన కార్యక్రమంలో తొర్నల్ గ్రామ సర్పంచ్ సంగ మేష్ పటేల్ పాల్గొని గ్రామానికి సంబంధిం చిన పలు ముఖ్య సమస్య లపై సబ్ కలెక్టర్ ఉమాహరతికి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో తాగునీటి సమస్య రోడ్ల మరమ్మ త్తులు,డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి,వీధిదీపాల ఏర్పాటు,పేదల గృహాల ని ర్మాణంవంటిఅం శాలను ఆమె దృష్టికి తీసుకువెళ్లి, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు.వెంటనే స్పం దించిన సబ్ కలెక్టర్ ఉమాహరతి గ్రామసమస్యలనుసాను కూలంగా పరిగణించిసంబంధితఅధికారులతోచర్చించి త క్షణచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ప్రజల సమ స్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఈ కార్య క్రమం ద్వారాగ్రామ ప్రజలకుతమ సమస్యలను నేరుగా అ ధికారులదృష్టికితీసుకెళ్లడానికి అవకాశంకల్పించడమేము ఖ్య ఉద్దేశమని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు సంబంధిత శాఖలఅధికారులుగ్రామస్తులు ప్రజాప్రతినిధు లు పాల్గొన్నారు

## రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు.





ఢిల్లీ / ఏప్రిల్ 16 / అక్షరం న్యూస్ –:

తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికై నేడు ఢిల్లీ పార్లమెంట్ రాజ్యసభ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ వేం నరేందర్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, ఎంపీలు, ఎమ్మెల్సీలు సహచర ఎమ్మెల్యేలతో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల ఆశయాల సాధనలో రాజ్యసభ సభ్యునిగా ఆయన సమర్ధవంతంగా సేవలందించాలని ఆకాంక్షిస్తూ శు భాభినందనలు తెలిపారు... ఎమ్మెల్యే నాగరాజు తో కలిసి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఆయుబ్, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ శ్రీ నిమ్మాని శేఖర్ రావు, కూడా వేం నరేందర్ రెడ్డి కి రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారుఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు వేం నరేందర్ రెడ్డి ఎన్నిక తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని, రాజ్యసభ వేదికగా రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పుష్పాలంకరణ, పంచకట్టు వేడుకకు రాష్ట్ర అధికార ప్రతినిధి,



**•భారత యాదవ మహాసభ నేతలు**


ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 (అక్షరం న్యూస్)

వేదిక ఆర్.కె.ఫంక్షన్ హాల్ వెంకటాపురం గ్రామం మేడేపల్లి రోడ్ ముదిగొండ మండలం ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ మండల నాయకులు రాగం కోటేశ్వరరావు ప్రశాంతి దంపతుల కుమార్తె జెస్సిక కుమారుడు శ్రీసాయి సన్నీ పుష్పాలంకరణ , పంచకట్టు వేడుకకు హాజరైన చిన్నారులను ఆశీర్వదించి దీవించిన రాష్ట్ర టిపిసిసి అధికార ప్రతినిధి,ఐఎన్ సి పార్టీ ప్రచార కమిటీ ఙ స్ట్రాటజీ కమిటీ మెంబర్ డాక్టర్ గంగదేవుల లోకేష్ యాదవ్, అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్, సత్తి వెంకన్న యాదవ్,అఖిల భారత యువ యాదవ మహాసభ జిల్లా యూత్ లీడర్ రవికుమార్ యాదవ్, యాదవ్ సంఘం పెద్దలు పాల్గొని జెస్సిక, శ్రీ సాయి సన్నీ లను ఆశీర్వదించి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మంచి భవిష్యత్తులో ఉన్న స్థాయికి వెళ్లాలని తల్లిదండ్రులకు యాదవ్ కుటుంబంలో మంచి పేరు తీసుకురావాలని దీవించారు.

## వైరా లయన్స్ క్లబ్ ల సభ్యులకు జిల్లాలో కీలక పదవులు







**• మనస్ఫూర్తిగా సేవలు అందించాలి ..**



**• డాక్టర్ కాపా మురళీకృష్ణ**

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా ఏప్రిల్ 16 (అక్షరం న్యూస్)

వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ లయన్స్ సభ్యులు లకు 2026-2 7గాను వీడిజి 1గా నియమితులైన గవర్నర్ ఎలక్ట్ కె వి ప్రసాద్ నల్లగొండలో జరిగిన కన్వెన్షన్ లో క్యాబినెట్

జిల్లా పదవులను ప్రకటించారు. వైరా లయన్స్ క్లబ్బులకు కీలక పదవులు రావడం పట్ల ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ హర్షం ప్రకటించారు. సమాజంలో సేవలందించే వారిని గుర్తించి జిల్లా బాధ్యతలు అప్పగించారని అన్నారు. పదవులు అలంకారప్రాయం కాకుండా మనస్ఫూర్తిగా సేవలు అందించాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు .డిస్ట్రిక్ట్ జిఈ టి కోఆర్డినేటర్ గా పీఎంజేఫ్ లయన్ ఉండ్రు శ్యాం బాబు జిల్లా ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ గా పీఎంజేఫ్ లయన్ లగడపాటి ప్రభాకర్ రావు రీజన్ చైర్ పర్సన్ గా నూకలశ్రీని వాసురావు ( వాసు ) జోన్ చైర్మన్ గా లయన్ తోటకూర శ్రీకాంత్ జిల్లా క్యాబినెట్ జాయింట్ ట్రెజరర్ లయన్ ఎం జె ఎఫ్ పెనుగొండ ఉపేందర్ రావు డిస్టిక్ ఉమెన్స్ ఎఫ్ డబ్ల్యు సి కోఆర్డినేటర్ గా ఎంజేఫ్ లయన్ వరలక్ష్మీ ఉండ్రు మైక్రో క్యాబినెట్ మెంబర్ గా చింతోజు నాగేశ్వరరావు జిల్లా కోఆర్డినేటర్లుగా నూకల ప్రసాదరావు గజ్జల కృష్ణమూర్తివై బుచ్చి రామారావు మాదినేని సునీత డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి చింత నిప్పు వెంకటయ్య వనమా విశ్వేశ్వరరావు డాక్టర్ శ్రీధర్ గౌడ్ జాల పుల్లారావు కొమ్మినేని శివప్రసాద్ కొమ్మినేని భారతి లు నియమించారు జిల్లాలో కీలక పదవులు లభించడం పట్ల ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ రీజన్ రీజియన్ చైర్మన్ చలువాది నగేష్ క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు ట్రెజరర్ గద్దె నీరజ లయన్ మిట్టపల్లి సత్యంబాబు ఏపూరి రాజారావు పులి క్రిష్ణార్జునరావు పదిమల పుష్పలత కొల్లా రాంబాబు నంబూరి రామారావు నంబూరు శ్రీనివాసరావు జాల పుల్లారావు కిషన్ ఉయ్యూరి రామకృష్ణ కన్యదారి హనుమాయమ్మ మాదినేని ప్రసాద్ రావు రంగా సత్యనారాయణ పుప్పాల అనంతరామయ్య నల్లమోతు లక్ష్మీనారాయణ రాయపూడి వెంకటేష్ నాళ్ల నాగేశ్వరరావు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి షేక్ లాల అహ్మద్ తదితరులు హర్షం ప్రకటించారు.



## ప్రజా బాంధవుడు,పేదల పక్షపాతి, ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్



**• ఘనంగా పల్లా కిరణ్ జన్మదిన వేడుకలు..**
**• పల్లా కిరణ్ సైన్యం ఆధ్వర్యంలో**
**• అనాధలకు, నిరుపేదలకు, అభాగ్యులకు, వృద్ధులకు**



**• పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు...**

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 (అక్షరం న్యూస్)

ప్రజా బాంధవుడు, పేదల పక్షపాతి, ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ పుట్టినరోజు సందర్భంగా పల్లా కిరణ్ సైన్యం ఆధ్వర్యంలో అనాధలకు, నిరుపేదలకు, అభాగ్యులకు, వృద్ధులకు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు వారి మధ్యలోనే పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.

స్థానిక ఖమ్మం నగరంలో ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ జన్మదిన రోజున సందర్భంగా పల్లా కిరణ్ బాటలో నడుస్తూ.. పల్లా కిరణ్ సైన్యం ఆధ్వర్యంలో సెయింట్ మేరీస్, అనాధ బాలికల ఆశ్రమంలో అనాధ పిల్లల సమక్షంలో బర్త్డే కేక్ కట్ చేసి, పిల్లలకు రుచికరమైన అల్పాహారం ఏర్పాటు చేశారు. మిషన్ హాస్పిటల్ ప్రాంగణంలో అనాధ



వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు ఉచితంగా కాటన్ చీరలు పంపిణీ చేశారు . అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్లో క్షయ (టిబి) మరియు క్యాన్సర్ వ్యాధులతో బాధపడుతున్న నిరుపేద పేషెంట్స్ కు పండ్లు పంపిణీ చేశారు


అదేవిధంగా రోడ్డు పక్కన గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ఎవరూ లేని నిరుపేద మహిళలకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో

పల్లా కిరణ్ సైన్యం

సభ్యులు 50 మంది వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా కిరణ్ సైన్యం సభ్యులను ప్రశంసలు కురిపిస్తూ, ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా వివిధ వర్గాల ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు ఉదాహరణకు సంవత్సరానికి 2 రెండు సార్లు ఉచిత మోగా వైద్య శిబిరం నిర్వహించుట, కరోనా సమయంలో 3000 మందికి మామిడికాయ పచ్చడి పంపిణీ, ప్రైవేటు టీచర్స్ మరియు పేదలకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ, వరదల సమయంలో నిత్యం అందుబాటులో ఉంటూ వరద బాధితులకు ఆహారం, నీరు, నిత్యవసర సరుకులు మరియు బట్టలు పంపిణి



ఇలా అన్ని వర్గాల ప్రజలకు అనేక సందర్భాల్లో అన్న దానాలు, నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు ప్రాథమిక మరియు ఉన్నత విద్య కొరకు ఆర్థిక సహాయం. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు, అనాధ బాలబాలికలకు మరియు యువతకు నిత్యం అనేక విధాలుగా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తు అండగా ఉండడం సంతోషంగా ఉన్నదని వ్యక్తం చేశారు.





## కట్కూరి కుమారి నివాళు లర్పించిన..కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 /తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో కట్కూరి కుమారి 14 వ వార్డు మెంబర్ ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్ యాక్సిడెంట్ లో గాయపడి చికిత్స పొందుతూ మరణించారు. గురువారం ఆమె దశదిన కార్యక్రమం వారి స్వగృహం అన్నారుగూడెం గ్రామంలో జరిగింది.

ఈ కార్యక్రమానికి గోపాలపేట సర్పంచ్ తళ్ల సుధారాణి వెంకటేశ్వర్లు హాజరై



కుమారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్యా అంజయ్య, తళ్ల అగస్టిన్, తంబాల ఆంథోనీ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సొంత వాహనాలతో కాలువల్లో పూడికలు తీస్తూ కోట్ల రూపాయల ఆదా చేస్తున్నాం మేయర్ మహంకాళి స్వామి






జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నగర పాలక సంస్థ స్వంత వాహనాలతో కాలువల్లో పూడిక తీయిస్తూ కాంట్రాక్ట్ పేర కోట్లాది రూపాయల నిధులు దుర్వినియోగం కాకుండా మిగులుస్తున్నామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి గారు అన్నారు. వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా 40 వ డివిజన్ లో స్థానిక కార్పోరేటర్ కజంపురం జయప్రద రాజేందర్ తో కలిసి ఆయన •ర్యటించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా పూడిక తీత పనులకు లక్షల రూపాయల నిధులు కేటాయిస్తూ పనులు మాత్రం తూ తూ మంత్రంగా చేపట్టడం ఆనవాయితీ గా వస్తున్నదని అన్నారు. ఈ ఆనవాయితీ కి చరమ గీతం పాడుతూ డబ్బులు వృధా చేయకుండా నగర పాలక సంస్థ స్వంత వాహనాలు , మునిసిపల్ పారిశుద్ధ్య సిబ్బందితోనే ప్రదాన కాలువల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టి పూడిక తొలగించే పనులు చేపడుతున్నామని అన్నారు. వార్డు సందర్శనలో భాగంగా తాను , స్థానిక కార్పోరేటర్ తో పాటు పాలక వర్గ సభ్యులు , అధికార యంత్రాంగం , సిబ్బంది స్పెషల్ డ్రైవ్ లో పాల్గొంటూ పర్యవేక్షిస్తూ పూర్తి స్థాయిలో పనులు పూర్తయ్యేలా చూస్తున్నామని అన్నారు. ఉల్లి గడ్డల బజార్ లో ప్రవహిస్తున్న డ్రెయిన్ ఆక్రమణకు గురై భవనాలు నిర్మించడంతో పూడిక తీసే పనులకు ఆటంకం కలుగుతున్నదని అన్నారు. అయినప్పటికీ పట్టు విడువకుండా ప్రత్యామ్నాయ మార్గాలలో పూడిక తీయించే పనులను చేయిస్తున్నామని అన్నారు. పూడిక తీయించని పక్షంలో రాబోయే వర్షాకాలంలో కాలువ నిండి మురుగు నీరు ఇళ్ళల్లోకి వచ్చే అవకాశం ఉందని అన్నారు. డ్రెయిన్ ప్రక్కన నివసిస్తున్న వారు చెత్త కాలువల్లో పడవేయకుండా సహకరించాలని కోరారు.



స్వచ్ఛ రామగుండం గా నగరం గుర్తింపు తెచ్చుకోవడానికి నగర పౌరులంతా ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అన్నారు.

కాగా 40 వ డివిజన్ ఉల్లి గడ్డల బజార్ లో రామన్ వారధికి ఇరువైపులా ఉన్న పెద్ద మురుగునీటి కాలువలో ఏళ్ల తరబడి నిలిచిపోయిన పూడికను పెద్ద పెద్ద యంత్రాలతో తొలగించి ట్రాక్టర్ల ద్వారా అప్పటికప్పుడే తరలించారు. దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తూనే , కాలువ ఒడ్డున ఖాళీ స్థలాల్లో చెత్త తొలగించే పనుల్లో నగర మేయర్ మహంకాళి స్వామి, పలువురు కార్పొరేటర్లు , అధికారులు కూడా శ్రమ దానం చేశారు. ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నవారందరికీ లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆద్వర్యంలో అల్పాహార ఏర్పాట్లు చేశారు. రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఇ ఇ. పి వి రామన్ , టి పి ఎస్ నవీన్ , డి . ఇ అఫ్తాబ్ , ఎ . ఇ , జమీల్ ,సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో కోకుమ్ జ్యూస్ లేదా ఉసిరి కాయ జ్యూస్.. రెండింటిలో దేన్ని తీసుకుంటే ఎక్కువ ఫలితం ఉంటుంది..?



వేసవి వేడి ఎక్కువగా పెరుగుతున్న సమయంలో ప్రజలు శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి అనేక రకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. ముఖ్యంగా శరీరాన్ని చల్లబరిచే పానీయాలను ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. వేసవిలో బయట మార్కెట్ లో లభించే శీతల పానీయాలకు బదులుగా సంప్రదాయ జ్యూస్ లను తీసుకోవడం మంచిది. వేసవిలో తీసుకోదగిన సహజ పానీయాల్లో కోకుమ్ జ్యూస్, ఉసిరి జ్యూస్ లు ముందు వరుసలో ఉంటాయని చెప్పవచ్చు. ప్రజలు కూడా వేసవిలో కోకుమ్ జ్యూస్, ఆమ్లా జ్యూస్ వంటి పానీయాలను ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. ఈ సంప్రదాయ సూపర్‌ఫుడ్స్‌తో తయారయ్యే ఈ జ్యూసులు శరీరానికి లోపల నుంచి చల్లదనం కలిగించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. కోకుమ్ పండ్లు, మొత్తం ఉసిరి కాయలు పోషకాలను అధికంగా కలిగి ఉంటాయి.

### తాజా జ్యూస్‌లను తీసుకోవడం శ్రేయస్కరం..

అయితే ప్రస్తుతం మార్కెట్లో సిరప్స్, పౌడర్ రూపంలో లభిస్తున్న జ్యూసులతో పోలిస్తే తాజా కోల్డ్-ప్రెస్డ్ జ్యూస్ లను తీసుకోవడం ఎక్కువ ప్రయోజనకరమని వైద్యులు చెబుతున్నారు. రెడీమేడ్ జ్యూసుల్లో కృత్రిమ రంగులు, రుచులు, రసాయనాలు ఉండే అవకాశం ఉంది. ఇవి ఆరోగ్య ప్రయోజనాలను తగ్గించవచ్చని కనుక తాజా జ్యూస్ లనే తీసుకునే ప్రయత్నం చేయాలని చెబుతున్నారు. అసలు వేసవిలో జ్యూస్ లను ఎందుకు తీసుకోవాలి.. కోకుమ్, ఉసిరి జ్యూస్ లలో ఏది శరీరానికి మేలు చేస్తుంది.. వంటి విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. వేసవిలో జీర్ణవ్యవస్థ నెమ్మదిస్తుంది. అందుకే ఆహారాన్ని తక్కువగా తీసుకుంటారు. ఈ సమయంలో కోకుమ్ లేదా ఆమ్లా జ్యూస్ వంటి పానీయాలను తీసుకోవడం వల్ల శరీరానికి నీరు అందుతుంది. అవసరమైన పోషకాలు లభిస్తాయి. శరీరం లోపల నుంచి చల్లగా ఉంటుంది.

### కోకుమ్ జ్యూస్‌తో కలిగే లాభాలు..

ఇక కోకుమ్ జ్యూస్ ను కోకుమ్ పండుతో తయారు చేస్తారు. దీనిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అలాగే దీనిలో ఆంథోసైనిన్లు వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇందులో గార్సినాల్ కూడా ఉంటుంది. ఇది యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను, శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. అలాగే దీనిలో హైడ్రాక్సీసిట్రిక్ యాసిడ్ వంటి ఆమ్లాలు కూడా ఉంటాయి. ఇవి జీర్ణశక్తిని మెరుగుపరచడంలో దోహదపడతాయి. అలాగే కొద్ది మొత్తంలో కాల్షియం, పొటాషియం, మెగ్నిషియం వంటి ఖనిజాలు కూడా ఇందులో ఉంటాయి. కోకుమ్ జ్యూస్ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. వేసవిలో వచ్చే అలసటను తగ్గిస్తుంది.

### ఉసిరికాయ జ్యూస్ అయితే..

ఉసిరి జ్యూస్ కూడా పోషకాలను కలిగి ఉంటుంది. మార్కెట్లో లభించే ప్యాక్డ్ జ్యూసుల్లో ఆమ్లా శాతం తక్కువగా ఉండే అవకాశం ఉంది. కాబట్టి లేబుల్ చూసి తీసుకోవడం మంచిది. తాజా ఆమ్లా జ్యూస్‌లో విటమిన్ సి 600-700 ఎమ్జి వరకు ఉంటుంది. అలాగే పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్స్ బలమైన యాంటీ ఆక్సిడెంట్ చర్యను అందిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షిస్తాయి. ఇందులో కాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్, పొటాషియం వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. ఈ జ్యూస్ లో ఉండే అమినో యాసిడ్లు శరీర జీవక్రియకు మద్దతును ఇస్తాయి. ఉసిరి జ్యూస్ లో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు మద్దతును ఇస్తుంది. ఇందులో క్యాలరీలు తక్కువగా ఉంటాయి కనుక రోజూ తీసుకోవడానికి అనుకూలంగా ఉంటుంది. ఉసిరి జ్యూస్ రోగనిరోధక శక్తిని పెంచి, శరీరానికి శక్తినిస్తుంది.

### దేన్ని తీసుకోవాలి..

కోకుమ్ జ్యూస్, ఉసిరి జ్యూస్ రెండూ కూడా ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కోకుమ్ జ్యూస్ శరీరాన్ని బాగా చల్లబరుస్తుంది. వేసవిలో వచ్చే జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. జీరా, ఉప్పు కలిపి ఈ జ్యూస్ ను తీసుకోవడం ఇంకా ప్రయోజనకరంగా ఉంటుంది. అదే విధంగా ఆమ్లా జ్యూస్ శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడుతుంది. మెటబాలిజాన్ని మెరుగుపరుస్తుంది. రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది.

# పాలడుగు గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన..వైరా మండలం వ్యవసాయ అధికారి మంజుఖాన్




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ /వైరా ఏప్రిల్ 16( అక్షరం న్యూస్)

వైరా మండలం పరిధిలోని పాలడుగు గ్రామంలో మార్కెడ్ సెంటర్ నందు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ అధికారి మంజుఖాన్ ఈ కింద విషయాలను రైతులకు వెల్లడించారు. నేటి గురువారం నుండి వైరా ఎల్ ఎస్ సిఎస్ పరిధిలో మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రం ప్రారంభం కానున్నట్లు తెలిపారు. తేమ14 శాతంలోబడి ఉండాలని, బయోమెట్రిక్ విధానం ప్రకారం మాత్రమే కొనుగోలు చేయాలని, ఒక్కో క్వింటాకు 2,400 రూపాయలకు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు తక్కువ ధరకు దళారుల అమ్ముకోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్నలు అమ్ముకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వాసంతి వైరా సొసైటీ సెక్రెటరీ అక్కిశెట్టి రామకృష్ణ సొసైటీ సిబ్బంది నర్సింహారావు, బొల్లం రామక్రిష్ణ, ఆనంద్, నారపోగు నాగరాజు పాలడుగు గ్రామ పంచాయతీ సర్పంచ్ గద్దల నరసింహారావు, రైతులు కోసూరి వెంకటరమణ, గంజినబోయిన రామయ్య, కోసూరి కృష్ణ, రాయల హరి, గంజినబోయిన శ్రీనివాసరావు, కేసుపల్లి శ్రీనివాసరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సుజాతనగర్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

**సుజాతనగర్ తాసిల్దార్ కృష్ణ ప్రసాద్ కు రైతు సంఘం వినతి పత్రం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / సుజాతనగర్/16 ఏప్రిల్ /అక్షరం న్యూస్:సుజాతనగర్ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎం ఆర్ ఓ కృష్ణ ప్రసాద్ వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కున్సోత్ ధర్మ మాట్లాడుతూ సుజాతనగర్ మండలంలో సుమారు 1900 ఎకరాల్లో మొక్కజొన్న రైతులు సాగు చేస్తున్నారని సింగభూపాలెం 3 పంచాయతీ సుజాతనగర్ సీతంపేట లక్ష్మీదేవి పల్లి రాఘవపురం ఉమ్మడి పంచాయతీల్లో అత్యధిక సంఖ్యలో మొక్కజొన్న పంట పండిస్తున్నారని సుమారు 70 వేల క్వింటాల మొక్కజొన్నలు పండించినరని పండించిన పంటను అమ్ముకోవడానికి కొత్తగూడెం వెళ్లాలంటే రవాణా ఖర్చులు అదనంగా ఉండి రైతులు నష్టపోయే అవకాశం ఉందని ఇప్పటికే ఈ సంవత్సరం కాలంలో సరైన పంటలు లేక రైతులు ఆగమ్య గోచరంగా ఉన్నారని అదేవిధంగా ఒక ఎకరానికి 26 క్వింటాల కొనుగోలు చేస్తామని తక్షణమే సుజాతనగర్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ఈ ప్రాంత రైతాంగ నాదుకోవాలని ఆయన ప్రభుత్వం డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు నల్లగొపు పుల్లయ్య, వీర్ల రమేష్,కాటాల తిరుపతిరావు,గండమాల భాస్కరరావు, కొండ కృష్ణ,చింతల శ్రీనివాసరావు,భూక్యా శంకర్, కిషన్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేట రహదారిపై ఖమ్మం మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జావేద్ మృతి

**జావేద్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి.**



ఖమ్మం జిల్లా/16 ఏప్రిల్ / అక్షరం న్యూస్ :

సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఖమ్మం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పిసిసి సభ్యులు మహమ్మద్ జావేద్ బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం అత్యంత దురదృష్టకరం. ఈ విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి మరియు జిల్లా మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ ఖమ్మం రెడ్ హిల్స్‌లోని వారి స్వగృహానికి వెళ్లి, జావేద్ గారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహమ్మద్ జావేద్ గారి మరణం కాంగ్రెస్ పార్టీకి మరియు మైనార్టీ విభాగానికి తీరని లోటు అని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి, నాయకత్వం ఎప్పటికీ గుర్తుండిపోతాయని కొనియాడారు. ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇస్తూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# బీసీసీఐకి ఫిర్యాదు చేసిన చెన్నై సూపర్ కింగ్స్!

ఐపీఎల్ చరిత్రలో చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య ఉండే వైరం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మైదానంలో ఆటగాళ్ల మధ్య ఉండే పోటీ, మైదానం బయట అభిమానుల మధ్య ఉండే సోషల్ మీడియా వార్ ఎప్పుడూ హాట్ టాపిక్‌గానే ఉంటుంది. అయితే, ఇప్పుడు ఈ వివాదం సరికొత్త స్థాయికి చేరుకుంది. మైదానం దాటి ఏకంగా భారత క్రికెట్ నియంత్రణ మండలి గడప తొక్కింది. బెంగళూరు వేదికగా జరిగిన మ్యాచ్ సందర్భంగా ఆర్‌సీబీ ప్రదర్శించిన ఒక పాటపై సీఎస్‌కే మేనేజ్‌మెంట్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ అధికారికంగా ఫిర్యాదు చేసింది. నివేదికల ప్రకారం, చిన్నస్వామి స్టేడియంలో ఆర్‌సీబీ మరియు సీఎస్‌కే తలపడిన సమయంలో, స్టేడియం స్పీకర్లలో ఒక వ్యంగ్య గీతాన్ని ప్లే చేశారు. అందులో దక్షిణ భారత ఆహార పదార్థాలైన 'దోశ-ఇడ్లీ'లను ప్రస్తావిస్తూ చెన్నై జట్టును, అక్కడి సంస్కృతిని తక్కువ చేసి చూపేలా పదప్రయోగాలు ఉన్నాయని సీఎస్‌కే వాదిస్తోంది. ఇది కేవలం క్రీడా స్ఫూర్తిని దెబ్బతీయడమే కాకుండా, ఒక ప్రాంతీయతను హేళన చేసేలా ఉందని చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ తన ఫిర్యాదులో పేర్కొంది. సాధారణంగా ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో జట్ల మధ్య 'బ్రాంటర్' (సరదా ఏడిపించుకోవడం) సహజం. కానీ, ఈసారి ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్ హద్దులు దాటిందని సీఎస్‌కే ప్రతినిధులు భావిస్తున్నారు. "ప్రతి జట్టుకు ఒక గౌరవం ఉంటుంది. ఆహారపు అలవాట్లు లేదా ప్రాంతీయ భాషలను ఉద్దేశించి వ్యంగ్యంగా పాటలు రూపొందించి స్టేడియంలో ప్లే చేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఇది అభిమానుల మధ్య ఘర్షణలకు దారితీసే ప్రమాదం ఉంది" అని సీఎస్‌కే తన లేఖలో స్పష్టం చేసింది. ఈ ఫిర్యాదును అందుకున్న



బీసీసీఐ వర్గాలు దీనిపై విచారణ జరుపుతామని హామీ ఇచ్చాయి. ఐపీఎల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ప్రకారం.. ఏ ఫ్రాంచైజీ కూడా ఇతర జట్ల గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తించకూడదు. స్టేడియంలో ప్లే చేసే కంటెంట్ మరియు పాటలపై నియంత్రణ ఉండాలని, దీనిపై ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్ వివరణ కోరతామని బోర్డు ప్రతినిధి ఒకరు తెలిపారు. ఈ వార్త బయటకు రావడంతో సోషల్ మీడియా వేదికగా ఇరు జట్ల అభిమానుల మధ్య యుద్ధం మొదలైంది. సీఎస్‌కే అభిమానులు 'బెంగళూరు మేనేజ్‌మెంట్ సంస్కృతి ఇదేనా?' అని ప్రశ్నిస్తుంటే, ఆర్‌సీబీ ఫ్యాన్స్ మాత్రం 'అది కేవలం సరదా కోసం చేసిన పని, దీనిని ఇంత పెద్దది చేయాల్సిన అవసరం లేదు' అని కౌంటర్ ఇస్తున్నారు. గతంలో కూడా కోహ్లీ-ధోనీ అభిమానుల మధ్య జరిగిన వివాదాలు ఇప్పుడు ఈ 'దోశ-ఇడ్లీ' గొడవతో మళ్లీ రాజుకున్నాయి.

## సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌కు ధోనీ దూరం!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఈ లీగ్‌లో ఏకంగా 5 సార్లు ట్రోఫీ ని గెలుచుకొని..మోస్ట్ సక్సెస్‌ఫుల్ ఫ్రాంచైజీగా నిలిచింది. కానీ, గత రెండు సీజన్లుగా చెన్నై సూపర్ కింగ్స్ లీగ్ దశలో మ్యాచ్ గెలిచేందుకే తీవ్రంగా శ్రమిస్తోంది. కొన్ని సందర్భాల్లో పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగుభాగన ఉండి ట్రోల్స్‌కు గురవుతోంది. అయితే చెన్నై గెలుపులోనూ ధోనీ ఉండగా.. ఇప్పుడు టీమ్‌లో ధోనీ లేకపోవడమే జట్టు వైఫల్యానికి ప్రధాన కారణమని ఫ్యాన్స్ అంటున్నారు. ఈ సీజన్‌లో గాయం కారణంగా రెండు వారాల పాటు దూరమైన మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ.. లేకపోవడం చెన్నై టీమ్ వైఫల్యానికి కారణంగా తెలుస్తోంది. దీంతో ధోనీ ఎప్పుడొస్తాడని సీఎస్కే టీమ్ సహా అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే శనివారం ఏప్రిల్ 18న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరగనున్న మ్యాచ్‌లో ధోనీ ఆడబోతున్నాడనే వార్తలు వచ్చాయి. కానీ, ఈ మ్యాచ్‌కు కూడా ధోనీ అందుబాటులో ఉండడం లేదని సమాచారం. సీఎస్కే మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ.. ఏప్రిల్ 23న వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్‌తో జరిగే ఐపీఎల్ 2026 మ్యాచ్‌లో అందుబాటులో ఉంటాడని తాజా సమాచారం. పిక్క కండరాల గాయం కారణంగా ఆరంభ మ్యాచ్‌లకు దూరమైన సంగతి తెలిసిందే. ధోనీ లేకుండా చెన్నై ఆడిన మ్యాచ్‌ల్లో 2 విజయాలు, 3 ఓటములతో సతమతమవుతోంది. అయితే సీఎస్కే తరువాతి మ్యాచ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) ఏప్రిల్ 18న జరగనుంది. అయినా కూడా ఏప్రిల్ 23న ముంబై ఇండియన్స్‌తో జరిగే మ్యాచ్‌లో ఆడనున్నాడని తెలుస్తోంది. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం.. సీఎస్కే వర్గాల నుంచి వచ్చిన సమాచారం ప్రకారం ధోనీ పూర్తి ఫిట్‌నెస్‌కు దగ్గరగా ఉన్నాడు. 2011 వన్డే ప్రపంచ కప్ టైటిల్‌ను భారత్‌కు అందించిన వాంఖడే మైదానంలో జట్టులోకి తిరిగి వచ్చే అవకాశం ఉంది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలో ఐదు మ్యాచ్‌లలో రెండు విజయాలతో సీఎస్కే ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో ఉంది. ఇటీవలే కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)తో మ్యాచ్‌కు ముందు, ధోనీ సీఎస్కే బ్యాటింగ్ కోచ్ మైఖేల్ హస్సీతో కలిసి శిక్షణ తీసుకున్నాడు. కానీ, అతను మైదానంలోకి రాలేదు. అదే విధంగా స్పిన్నర్ నూర్ అహ్మద్‌తో కలిసి ప్రాక్టీస్ చేస్తూ కనిపించాడు. మహేంద్ర సింగ్ ధోనీ చివరిసారిగా ఏప్రిల్ 20, 2025న వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సీఎస్కే తరఫున ఆడాడు. ఆ మ్యాచ్‌లో అతను ఆరు బంతుల్లో 4 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో ధోనీ లేకపోవడంతో.. సంజు సామ్సన్ సీఎస్కే తరఫున వికెట్ కీపర్-బ్యాటర్ గా ఉన్నాడు.

# కింగ్స్ అజేయంగానే.. పంజాబ్‌కు నాలుగో విజయం

- ముంబైకి తప్పని ఓటమి
- క్వింటన్ డికాక్ శతకం వృథా
- రాణించిన ప్రభ్‌సిమ్రన్, శ్రేయాస్




ముంబై: ఐపీఎల్-19లో ఓటమన్నదే లేకుండా ఆడుతున్న పంజాబ్ కింగ్స్ జైత్రయాత్ర కొనసాగించింది. బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు తోడు టాపార్డర్ బ్యాటర్ల బాదుడుతో ఆ జట్టు ముంబై ఇండియన్స్‌ను చిత్తు చేసి సీజన్‌లో నాలుగో విజయాన్ని నమోదుచేసింది. వాంఖడే వేదికగా జరిగిన పోరులో పంజాబ్.. ముంబైని 7 వికెట్ల తేడాతో ఓడించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. ప్రభ్‌సిమ్రన్ సింగ్ (39 బంతుల్లో 80 నాటౌట్, 11 ఫోర్లు, 2 సిక్స్‌లు), కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ (35 బంతుల్లో 66, 5 ఫోర్లు, 4 సిక్స్‌లు) మెరుపు ఇన్నింగ్స్‌లతో ఛేదనను ఆ జట్టు 16.3 ఓవర్లలో మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి దంచేసింది.
మొదట బ్యాటింగ్‌కు వచ్చిన ముంబైకి డికాక్ (60 బంతుల్లో 112 నాటౌట్, 8 ఫోర్లు, 7 సిక్స్‌లు) ఈ సీజన్‌లో తన ఆగమనాన్ని సెంచరీతో ఘనంగా చాటడంతో ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 195 రన్స్ చేసింది. నమన్ ధీర్ (31 బంతుల్లో 50, 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) డికాక్‌కు అండగా నిలిచి అర్ధ శతకంతో రాణించాడు.

### ప్రభ్‌సిమ్రన్, సర్పంచ్ సాబ్ జోరు

4, 4, 6, 4.. ఛేదనలో చాహర్ వేసిన తొలి ఓవర్లోనే పంజాబ్ ఓపెనర్ల జోరు అది. ఆదిలోనే రెండు కీలక వికెట్లను కోల్పోయినా ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్, 'సర్పంచ్ సాబ్' శ్రేయాస్ దూకుడుతో కింగ్స్ మ్యాచ్‌ను పూర్తి ఏకపక్షంగా మార్చేసింది. రెండు బౌండరీలు, ఓ సిక్స్‌తో జోరు చూపించిన ప్రియాన్ష్ (15)తో పాటు కనోలి (17)ను గజన్‌ఫర్ ఔట్ చేసినా అది పంజాబ్ ఛేదనపై ప్రభావం చూపలేకపోయింది. ఫామ్‌ను కొనసాగిస్తూ ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్, ముంబై బౌలర్లపై విరుచుకుపడ్డాడు. చాహర్, హార్దిక్, శార్దూల్.. అందరూ అతడి బాదుడుకు బాధితులే. హార్దిక్ పదో ఓవర్లో రెండు బౌండరీలతో కింగ్స్ స్కోరుబోర్డు వంద పరుగులు దాటింది.
ఆ తర్వాత శార్దూల్ బౌలింగ్‌లో రెండు ఫోర్లతో అతడి హాఫ్ సెంచరీ పూర్తయింది. అదే ఓవర్లో సిక్స్‌తో జోరందుకున్న శ్రేయాస్.. ఈ సీజన్‌లో ఒక్క వికెట్ కూడా తీయలేక చతికిలపడుతున్న బుమ్రా బౌలింగ్‌లో డీప్‌మిడ్ వికెట్ మీదుగా చూడచక్కని సిక్స్ కొట్టాడు. అతడే వేసిన 15వ ఓవర్లో రెండు ఫోర్లతో అయ్యర్ కూడా సీజన్‌లో వరుసగా మూడో అర్ధ శతకాన్ని నమోదుచేశాడు. శార్దూల్ ఓవర్లో రెండు సిక్స్‌లు కొట్టిన శ్రేయాస్, మూడో బంతికి నిష్క్రమించడంతో 66 బంతుల్లోనే 139 పరుగుల మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. అప్పటికే విజయం ఖాయమవగా.. స్టోయినిస్ (10ని), ప్రభ్‌సిమ్రన్ మిగతా పని పూర్తిచేశారు.



### నిలబెట్టిన డికాక్, నమన్

అర్ష్‌దీప్ విసిరిన రెండో ఓవర్లో ఇచ్చిన డబుల్ షాకులతో 12/2గా నిలిచిన ముంబైని ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ ఆడిన డికాక్, మిడిలార్డర్‌లో నమన్ ఆదుకున్నారు. ఈ జోడీ మూడో వికెట్‌కు 68 బంతుల్లోనే శతాధిక (122) భాగస్వామ్యం నెలకొల్పి ఆతిథ్య జట్టుకు పోరాడగలిగే స్కోరునందించారు. రికెల్టన్ వికెట్‌తో ఐపీఎల్ కెరీర్‌లో వందో వికెట్‌ను తన ఖాతాలో వేసుకున్న అర్ష్‌దీప్ రెండో బంతికి సూర్యను డకౌట్ చేశాడు. ఈ దశలో డికాక్, ధీర్ పంజాబ్ బౌలింగ్‌పై ఎదురుదాడికి దిగి బౌండరీలు, సిక్స్‌లతో రెచ్చిపోయారు. డికాక్‌కు పూర్తి సహకారం అందించిన నమన్.. శశాంక్ ఓవర్లో లాంగాన్ మీదుగా సింగిల్ తీసి హాఫ్ సెంచరీ సాధించినా అదే ఓవర్లో లాంగాఫ్ వద్ద బార్ట్‌లెట్‌కు చిక్కడంతో మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. శశాంక్ ఓవర్లో రెండు సిక్స్‌లతో 90లలోకి వచ్చిన డికాక్.. బార్ట్‌లెట్ బౌలింగ్‌లో బౌండరీతో ఈ లీగ్‌లో మూడో సెంచరీని నమోదుచేశాడు.

### అయ్యర్ సూపర్..

శ్రేయాస్ అయ్యర్ సూపర్ ఫీల్డింగ్‌తో అదరగొట్టాడు. యాన్సెన్ 18వ ఓవర్‌లో హార్దిక్ కొట్టిన షాట్‌ను బౌండరీ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న అయ్యర్ అమాంతం గాల్లోకి ఎగిరి బంతిని ఒడుపుగా పట్టుకున్నాడు. అంతటితో ఆగకుండా బ్యాలెన్స్ కోల్పోతున్న సమయంలో అంతే సమయస్ఫూర్తితో బంతిని మైదానంలోకి విసరడంతో అప్పటికే అక్కడ సిద్ధంగా ఉన్న బార్ట్‌లెట్ క్యాచ్‌ను పూర్తి చేశాడు. ఇదంతా క్షణాల్లో జరిగిపోయింది.

సంక్షిప్త స్కోర్లు
ముంబై: 20 ఓవర్లకు 195/6 (డికాక్ 112ని, నమన్ 50, అర్ష్‌దీప్ 3/22, శశాంక్ 1/19);
పంజాబ్: 16.3 ఓవర్లకు 198/3 (ప్రభ్‌సిమ్రన్ 80ని, శ్రేయాస్ 66, గజన్‌ఫర్ 2/31)

## కోహ్లీని ఆశ్చర్యపరిచిన మయాంక్ యాదవ్



క్రికెట్ మైదానంలో పోటీ ఎంత తీవ్రంగా ఉన్నా, ఆటగాళ్ల మధ్య ఉండే గౌరవం ఆటకు అసలైన అందాన్ని తెస్తుంది. ఐపీఎ ల్ 2026 సీజన్‌లో భాగంగా బుధవారం రాత్రి ఎం. చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరిగిన ఉత్కంఠభరిత పోరులో అటువంటి ఒక అరుదైన దృశ్యం చోటుచేసుకుంది. మ్యాచ్ ముగిసిన తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ యువ ప్లేయర్ చేసిన ఒక పని, విరాట్ కోహ్లీని సైతం ఆశ్చర్యానికి గురిచేసింది. లక్నో సూపర్ జెయింట్స్ నిర్దేశించిన 147 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్‌సీబీకి విరాట్ కోహ్లీ (49 పరుగులు, 34 బంతులు) అద్భుతమైన పునాది వేశారు. తన క్లాసిక్ షాట్లతో చిన్నస్వామి స్టేడియాన్ని హోరెత్తించిన కోహ్లీ, కేవలం ఒక పరుగు దూరంలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నారు. అయితే, ఆర్‌సీబీ 5 వికెట్ల తేడాతో విజయం సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకున్న తర్వాత, మైదానంలో ఆటగాళ్లందరూ ఒకరినొకరు అభినందించుకుంటున్న సమయంలో ఒక విశేషం జరిగింది. లక్నోకు చెందిన ఒక యువ ఫాస్ట్ బౌలర్ (వార్తల ప్రకారం మయాంక్ యాదవ్ లేదా యువ పేసర్ మయుక్ చౌదరి) విరాట్ కోహ్లీ దగ్గరికి వెళ్లి, ఆయన పట్ల ఎంతో వినయాన్ని ప్రదర్శించారు. కోహ్లీని ఒక లెజెండ్‌గా భావించే ఆ యువ బౌలర్, కోహ్లీ దగ్గరికి వచ్చి ఆయన ఆశీర్వాదం తీసుకున్నట్లుగా ప్రవర్తించడమే కాకుండా, వికెట్ల మధ్య కోహ్లీ వేగం మరియు ఫిట్‌నెస్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ హఠాత్పరిణామానికి కోహ్లీ కాసేపు ఆశ్చర్యపోయినా, వెంటనే ఆ యువ ఆటగాడిని ఆత్మీయంగా హత్తుకుని మెచ్చుకున్నారు. ఈ మ్యాచ్‌కు ముందు విరాట్ కోహ్లీ చీలమండ గాయంతో ఇబ్బంది పడుతున్నట్లు వార్తలు వచ్చాయి. అందుకే ఆయన ఈ మ్యాచ్‌లో 'ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్'గా బరిలోకి దిగారు. ఫీల్డింగ్ చేయకపోయినా, బ్యాటింగ్ సమయంలో ఆయన క్రీజులో పరిగెత్తిన తీరు చూస్తుంటే ఎక్కడా గాయం లక్షణాలు కనిపించలేదు. ఆ యువ బౌలర్ కూడా ఇదే విషయాన్ని కోహ్లీతో చర్చిస్తూ, "మీ ఎనర్జీ లెవల్స్ చూస్తుంటే మాకే ఆశ్చర్యంగా ఉంది" అని అన్నట్లు తెలుస్తోంది. ఈ మ్యాచ్‌లో ఆర్‌సీబీ బౌలర్లు రసిక్ సలాం (4/24), భువనేశ్వర్ కుమార్ (3/27) అద్భుత ప్రదర్శనతో లక్నోను 146 పరుగులకే కట్టడి చేశారు. అనంతరం కోహ్లీ 49 పరుగులతో మెరవగా, చివర్లో రజత్ పాటిదార్ (27), జితేష్ శర్మ (23) మెరుపులు మెరిపించి ఆర్‌సీబీకి సునాయాస విజయాన్ని అందించారు. కేవలం 15.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించిన బెంగళూరు, తమ రన్ రేట్‌ను భారీగా మెరుగుపరుచుకుని టేబుల్ టాపర్‌గా నిలిచింది.

## ముకుల్ చౌదరికి కృనాల్ పాండ్యా వార్నింగ్

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో నిన్న బుధవారం జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ), లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో ఆర్సీబీ గెలుపొంది.. ఐపీఎల్ పాయింట్ల పట్టికలో తొలిస్థానానికి ఎగబాకింది. అయితే ఈ మ్యాచ్ జరుగుతున్న తొలి ఇన్నింగ్స్ అనగా లక్నో బ్యాటింగ్ చేస్తున్న సమయంలో మైదానంలో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య వాగ్వాదం జరిగింది. లక్నో బ్యాటర్ ముకుల్ చౌదరితో ఆర్సీబీ లెగ్ స్పిన్నర్ కృనాల్ పాండ్యా మధ్య వివాదం చెలరేగింది. కృనాల్ పాండ్యా బౌలింగ్‌లో ముకుల్ చౌదరి ఓ పవర్ ఫుల్ షాట్ కొట్టగా.. అదే సమయంలో వారిద్దరి మధ్య మాటలు జారినట్లు తెలుస్తోంది. అయితే కెమెరాలో ఆర్సీబీ స్పిన్నర్ కృనాల్ పాండ్యా కోపంతో అరుస్తున్నట్లు చూపించారు. కానీ, వారిద్దరి మధ్య ఏం జరిగిందనే విషయం తెలియరాలేదు. అయితే పిచ్‌లో ఉండే వికెట్ మైక్స్ వారి మాటలను రికార్డు చేశాయి. బౌండరీ తర్వాత కృనాల్ పాండ్యా స్లెడ్జింగ్‌కు పాల్పడినట్లు తెలిసింది. ముకుల్ చౌదరి మొదట కొట్టిన భారీ షాట్ తర్వాత.. కృనాల్ పాండ్యా ఆ బ్యాటర్‌ను స్లెడ్జింగ్ చేస్తూ, మరోసారి అదే షాక్ ఆడమని సవాలు విసిరాడు. క్రీజ్‌లో మానసిక ఒత్తిడిని కలిగించే ప్రయత్నంలో, పాండ్యా తర్వాతి బంతినే కొట్టమని చౌదరిని స్పష్టంగా సవాలు చేశాడు. అదే విధంగా తన తర్వాతి బాల్‌లో కూడా బౌండరీతో ముకుల్ అలరించాడు. ఆ షాట్ తర్వాత ముకుల్ పాండ్యాతో నేరుగా కళ్ళలోకి చూస్తూ, తాను సవాలును స్వీకరించానని చెప్పాడు. తన తర్వాతి ఓవర్‌లో బ్యాటర్ వికెట్ తీస్తానని పాండ్యా శపథం చేయడంతో ఈ వాగ్వాదం కొనసాగింది. టీ20 క్రికెట్ మ్యాచ్ టెన్షన్ వాతావరణంలో స్లెడ్జింగ్ లేదా ఇరు టీమ్స్ సవాళు సాధరణమైనా.. అయితే అందుకు కొంత హద్దు ఉంది. ప్రస్తుతం వీరిద్దరి వాగ్వాదం ఇప్పుడు ఐపీఎల్ నిర్వహణ అధికారుల వద్దకు చేరింది. క్రికెట్ స్ఫూర్తిని కాపాడేందుకు ఆటగాళ్ల ప్రవర్తన మరియు మైదానంలో దూకుడుకు సంబంధించి ఐపీఎల్ పాలక మండలి కఠినమైన మార్గదర్శకాలను పాటిస్తుంది. పరిస్థితి శారీరక ఘర్షణగా మారకుండా నివారించడానికి, స్టేడియంలో ఉన్న అంపైర్లు ఆటగాళ్లను నిశితంగా గమనిస్తూ కనిపించారు. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించి మ్యాచ్ రిఫరీ నుండి వచ్చే ఏవైనా తదుపరి నివేదికల వల్ల, సంబంధిత ఆటగాళ్లకు జరిమానాలు లేదా అధికారిక హెచ్చరికలు విధించే అవకాశం ఉంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609